ఊరూరా పాపన్నకు నివాళి..


పల్లెపల్లెనా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

విగ్రహాలు, చిత్ర పటాలకు శ్రద్ధాంజలి..

పాపన్న సేవలను గుర్తు చేసుకున్న గౌడ కులస్థులు

ఆయన చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్

వివరాలు: లోపలి పేజీల్లో




ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
శనివారం 19, ఆగస్టు 2017





ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. కానీ, మారుతున్న కాలంలో ఎన్నో రకాల వ్యాధులు జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. ముఖ్యంగా బాల్యంలోనే భయానక జబ్బులు మహమ్మారిలా పట్టి పీడిస్తున్నాయి. తల్లిదండ్రులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో ఒక వ్యాధి పిల్లలను వెంటాడుతూనే ఉంది. కొందరికి సాధారణ జ్వరాలు వస్తే.. మరికొందరికి దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమవుతూ ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు, మందులను చిన్నారులకు పంపిణీ చేస్తున్నాయి. చాలా రకాల వ్యాధులకు బాల్యంలోనే అంతమొందించే దిశగా అడుగులు వేస్తున్నాయి. తాజాగా జిల్లా వ్యాప్తంగా మీజిల్స్, రూబెల్లా రోగ నిరోధక టీకాలు వేస్తున్న నేపథ్యంలో పిల్లల్లో వచ్చే వ్యాధులపై ప్రత్యేక కథనం.

-రాయపర్తి



- చిన్నారుల వ్యాధులపై విస్తృత ప్రచారం
- ఎప్పటికప్పుడు రోగ నివారణ టీకాలు
- ఇంద్రధనుష్‌తో ఏడు రకాల వ్యాధులకు ఒకే టీకా
- పాఠశాల విద్యార్థులే లక్ష్యంగా పంపిణీ
- అవగాహన పెంచుకోవాలంటున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ



వ్యాధుల అంతం

బాల్యంలోనే రోగ నిరోధక టీకాలు

వివరాలు: 12లో

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

9

పరకాలను డివిజన్ చేసి భూపాలపల్లిలో కలపాలి..

స్పీకర్‌కు అఖిల పక్ష నాయకుల వినతి

20

జ్ఞాపకాల పరిమళం ఫొటో

ప్రతీ ఒక్కరి జీవితంతోనూ పెనవేసుకున్న అపు'రూప' బంధం

కాలానుగుణంగా ఫొటోగ్రఫీలో ఎన్నెన్నో ఆధునిక మార్పులు

కెమెరా ఫోన్లతో విస్తృతమైన ఆదరణ

శుభకార్యాల్లో ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్లకు పెరుగుతున్న డిమాండ్

డ్రోన్ కెమెరాల చిత్రీకరణకు సంపన్నుల మొగ్గు



శాయంపేట చెరువులో చేపల వల వేస్తున్న మత్స్యకారుడు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

'యువత క్రీడా రంగంలో రాణించాలి'

సంగెం: యువత క్రీడారంగం వైపు పయనించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సంగెం ఎస్సై దీపక్ సూచించారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఆయన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత విద్య, ఉపాధి అవకాశాలతో పాటు క్రీడా రంగంలో రాణించాలని, శిక్షణ పొంది రాష్ట్ర, జిల్లా స్థాయిలో తగిన గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా నల్లబెల్లి, ఎల్గూర్‌రంగంపేట, తీగరాజుపల్లి, సంగెం, తిమ్మాపురం గ్రామాలకు చెందిన క్రీడాకారులు టీంలుగా ఏర్పడి క్రీడల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

5.	73119597352	సోమరపు సోమేశ్వర్, లచ్చయ్య, దంతాపల్లి.	20.65
6.	73119920557	భూక్య యువరాజు, హర్జ, గైమాతండా.	20.23
7.	73120054832	భూక్య రవి, సెట్యా, ఎర్రకుంటతండా.	22.95
8.	73120084404	గుండ్ల శ్రీనివాస్, బిక్షం, నర్సింహులపేట.	50
9.	73120160919	భూక్య కైలా, భద్రు, గైమాతండా.	23.1
10.	73120280942	బాదావత్ వెంకన్న, భాగ్య, బొడ్కతండా.	74.33
11.	73120283670	బాదావత్ మంగ్యా, బావుసింగ్, బొడ్కతండా.	14.36
12.	73120313924	ఎల్లు మధుసూదన్ రెడ్డి,లక్ష్మినరసింహరెడ్డి, వంతడ్పుల.	46.9
ధర్మసాగర్ బ్రాంచ్ : 9490157449			
1.	73119339243	తొట సంపత్, లింగయ్య, నర్సింగరావుపల్లి.	18.13
2.	73119423249	బంక పార్వతి, చంద్రయ్య, ధర్మసాగర్.	51.01
3.	73119443040	బుస్స ఐలయ్య, మల్లయ్య, పీచర.	34.14
4.	73119663156	బోనగిరి సాంబయ్య, బొందయ్య, సోమదేవరపల్లి.	17.48
5.	73120028697	బాకటి సరిత, రాజు, దేవునూరు.	23.66
6.	73120122714	మిట్లపల్లి సాంబరాజు, కెదారి, రామన్నగూడెం.	34.89
7.	73120282112	పొడిశెట్టి చిరంజీవి, సామెలు, దేవునూరు.	26.23
8.	73120357984	ఆరెల్లి లక్ష్మి, యాదగిరి, దేవునూరు.	20.
మల్లంపల్లి బాంచ్ : 9490157428			
1.	73119375351	పెండ్లి సంజీవ్, సమ్మయ్య, హనుమాన్ నగర్.	22.9
2.	73119541207	జంపల సరోజన, చిన్నమల్లయ్య, యండి.గౌస్‌పల్లి.	9.9
3.	73119900619	సప్పారపు మల్లేశ్వరి, పెద్ద మస్తాన్ రెడ్డి, శ్రీనగర్.	31
4.	73119902414	భూక్య భద్రు, నాజు, భూపాల్‌నగర్.	21.2
నాంచారిమడూర్ బ్రాంచ్ : 9490157433			
1.	73119270777	బానోతు రవి, రాములు	39.900
2	73119314581	అనుముల వెంకన్న, మల్లయ్య	11.424
3	73119348362	పింగిలి ఉష, సంతోష్	50.000
4	73119478062	వెంకన్న గుగులోతు, ధూల్యా	30.000
5	73119523254	చిదిమిల్ల లక్ష్మయ్య, జెనార్ధన్	35.600
6	73119535941	శ్రీను బానోతు, రాజు	11.200
7	73119621637	మండ ఎల్లమ్మ, ఎల్లయ్య	24.944
8	73119630710	వాంకుడోతు లక్యా, పుల్య	23.500
9	73119633904	రాపాక మనోధర చారి, రామయ్య	8.700
10	73119932552	వాంకుడోతు వెంకన్న, సోమ్లు	26.200
11	73120048692	బొమ్మెరబోయిన వెంకన్న, ఎల్లయ్య	25.448
12	73120386926	యాకూబ్ లకావత్, సజ్జన్	26.300
13	73120425265	బాదావత్ బక్కులు, హరియ	29.900
14	73120395089	బానోతు కిషన్, లక్య	29.962
కాశిబుగ్గ బ్రాంచ్ : 9440908387			
1.	73120155150	కూరకుల చంద్రశేఖర్, కాశిబుగ్గ.	49
పస్రా బ్రాంచ్ : 9490157437			
1.	73118882582	తండా అంజనేయులు, బిక్షం, మోదులగూడెం.	48.67
2.	73118742880	బానోతు చిన్న, లుంబా, కార్లెపల్లి.	19.85
3.	73115762515	ఆకునూరి సరిత, స్వామి, గోవిందరావుపేట.	16.89
నల్లబెల్లి బ్రాంచ్ : 9490157432			
1.	73118481699	బాషబోయిన చంద్రయ్య, దస్తాగిరిపల్లి.	43.28
2.	73118725445	లండె బాపురావు, గోపాలపురం.	20.1
3.	7318842240	జాటోతు చెతన్ కుమార్, ముచ్చింపుల.	29.13
4.	73119157060	ఎల్లగొండ భాస్కర్, నల్లబెల్లి.	28.65

నిబంధనలు : 1) ఏ నోటీసు లేకుండా, ఏకారణం చూపకుండా వేలం తేదీని పొడిగించుటకు, రద్దుచేయుటకు మరియు తగిన ధర రానిచో తిరిగి వేలం నిర్వహించుటకు బ్యాంకువారికి పూర్తి అధికారము కలదు.
2) వేలందారుని ఏ ఆఫర్‌నైనను అంగీకరించుట లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కు కలదు.
3) వేలం పాటలో పాల్గొనదలచినవారు అదేరోజు ముందుగా 1000/- రూపాయలు ధరావత్తుగా చెల్లించవలెను.
4) వేలంలో గెలిచిన పాటాదారులు పాట మొత్తమును వేలం పూర్తి అయిన వెంటనే చెల్లించి వస్తువులను తీసుకుని వెల్లవలెను. లేనిచో చెల్లించిన ధరావత్తును స్వాధీనపరుచుకొనబడును.
5) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారికి పూచీ ఏమీలేదు.
6) ఇతర నియమ నిబంధనలు, షరతులకై బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించగలరు.
7) ఈ పాటా లావాదేవీలలో బ్యాంకువారిదే తుదినిర్ణయం అని గ్రహించగలరు.
మరియు ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.
ముఖ్యగమనిక : 1) మేము పంపిన నోటీసు అందనివారు ఈ ప్రకటనను నోటిసుగా భావించి, వేలం తేదీలోగా బాకీ చెల్లించి మీ ఆభరణములను తీసుకొనగలరని విజ్ఞప్తి. లేనిచో తమ వస్తువులు వేలం వేయబడును.
2) నోటీసులు అందనివారు కొంత మొత్తమును జమచేసి పూర్తిగా కట్టనివారు వేలం తేదీనాటికి పూర్తిగా చెల్లించనిచో వారి ఆభరణములు కూడా వేలం వేయబడును.
3) ఖాతాదారులలో ఎవరైనా మరణించి ఉండిన వారి వారసులకు కూడా ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయడమైనదిగా భావించవలెను.
4) వేలం తరువాత బాకీ పూర్తిగా రద్దుగాని పక్షంలో మిగిలిన బాకీ పైకం కొరకు బాకీ దారునిపై లేదా వారసులపై చట్టరిత్యా చర్యతీసుకోబడును.
5) వేలంరోజు తరువాత ఏరోజునైనా వస్తువలను వేలం వేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
6) తూకంల యొక్క వివరములు ఈ ప్రకటనలో లేనివారు వారి యొక్క సంబంధిత శాఖ అధికారిని సంప్రదించగలరు.
తేది : 19-08-2017
సం/- **ప్రాంతీయ అధికారి**, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, వరంగల్ ప్రాంతీయ కార్యలయం.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి



సురేష్ మృతదేహం



లావుడ్య సురేష్ (ఫైల్)

చెన్నారావుపేట: మండలంలోని ఖాదర్‌పేట శివారు గొల్లపల్లె తండాకు చెందిన లావుడ్య సురేష్(21) అనుమానస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. స్థానిక ఎస్సై జగదీష్ కథనం ప్రకారం.. లావుడ్య మంజూల-రాము కుమారుడు సురేష్ తన స్నేహితుడు అంగోతు సుధాకర్‌ను తీసుకొని ద్విచక్ర వాహనంపై సమీపంలో ఉన్న సూర్యపేట తండాకు గురువారం సాయంత్రం వెళ్లాడు. తండాలో ఉష అనే అమ్మాయితో సురేష్ మాట్లాడుతుండగా ఆమె బాబాయి కుమారుడు నవీన్ చూసి, ఉష నాన్న ఈర్యతో చెప్పాడు. దీంతో అమ్మాయితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నిస్తూ సురేష్, సుధాకర్‌ను ఈర్య, నవీన్ కలిసి కొట్టారు. సూర్యపేటతండా నుంచి తిరిగి వచ్చిన సురేష్ ద్విచక్ర వాహనంపై అడ్డబాట తండాకు వెళ్లాడు.స్నేహితుడు సుధాకర్ గొల్లపల్లెతండాకు వెళ్లాడు. సాయంత్రం వరకు సురేష్ ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువులు చుట్టు పక్కల వెతకగా అడ్డబాటతండా వద్దనున్న ఎస్సారెస్పీ కాలువ సమీపంలో శవమై కనిపించాడు.కాగా మృతుడి వద్ద పురుగుల మందు డబ్బా ఉండటంతో క్రిమిసంహారక మందు తాగి మృతి చెందాడని పోలీసులు భావిస్తుండగా, ఈర్య. నవీన్ కలిసి కొట్టి చంపారని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. మృతుని తల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవాన్ని పోస్టుమార్టానికి తరలించి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కూలిన మురుగుకాలువ



పత్తిపాక లో కూలిన మురుగు కాలువ

శాయంపేట: మండలంలో పత్తిపాక గ్రామంలోని బీసీ కాలనీలో నిర్మిస్తున్న మురుగు కాలువ మధ్యలో కొంతభాగం శుక్రవారం కూలింది. కొద్ది రోజులుగా కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే గురువారం కొంత వరకు నిర్మాణం చేపట్టారు. ఉదయం కూలీలు వచ్చి కాలువ నిర్మాణానికి ఉపయోగించిన ఇనుప రేకులను తొలగించగా ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో స్థానికులు నాసిరకం నిర్మాణమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికి కూలితే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాగా,ఈ విషయమై కాంట్రాక్టర్ మాట్లాడుతూ నిర్మాణం చేసిన కొద్దిసేపటికే వర్షం పడటంతో నీళ్లు నిలిచి కూలిందని, కేవలం 6 ఇంచుల మందంతోనే ప్రతిపాదనలో ఆ విధంగానే చేస్తున్నామని, నాణ్యతతోనే పనులు జరుగుతున్నాయన్నారు.


స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అద్దె భవనము కొరకు ఆహ్వానం

నెల్లికుదురు, రాయపర్తి, నర్సింహులపేట (SBI) శాఖల కొరకు సుమారు 2000-2500 చ॥ అ॥ గ్రౌండ్ ఫ్లోర్ భవనము లీజుకు కావలెను. ఆవరణ యజమానులు 3 ఫేజ్ విద్యుత్ సరఫరా, తగినంత పార్కింగ్ స్థలం మరియు జనరేటరు కొరకు స్థలాన్ని ఉచితముగా సమకూర్చవలెను.

నిర్మించి సిద్దంగా ఉన్న, సెమిఫినిష్ట్ ఆఫర్ చేయుటకు ఆసక్తికల యజమానులు / సంస్థలు ఈ ప్రకటన తేది నుండి 21 రోజులలోగా సీల్డు కవరులో, ఫోర్ ఏరియా ప్రాతిపదికపై చ॥ అ॥ ఒక్కింటికి అద్దెరేటు ఖచ్చితంగా తెలుపుతూ, బిల్డింగ్ ప్లానుతో పాటు నియమ నిబంధనలతో దిగువ సంతకం దారుకు ధరఖాస్తు చేయవచ్చును.

రీజినల్ మేనేజరు,
SBI రీజినల్ బిజినెస్ ఆఫీసు, రీజియన్ -4 (రూరల్)
ఒకటవ అంతస్తు, C/o అడ్మినిస్టేటివ్ ఆఫీసు
JPN రోడ్, వరంగల్, వరంగల్ జిల్లా. సెల్ : 8886669494

యజమానులు చిరునామ కవరు పై భాగమున పూర్తి వివరాలను వ్రాసి పంపగలరు.



బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆవశ్యన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. రుణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **ఆగస్టు 28, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత రుణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా రుణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనను తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : ఘట్‌కేసర్	
179305002749	గంగాద్రి గణేష్
179305002765	బిట్ల అనిల్ కుమార్
179305002745	కొట్టం వేమన్ రెడ్డి
శాఖ పేరు: గోదావరిఖని	
068205004748	వంగపల్లి రాజిరెడ్డి
068205005111	దేవేందర్ లెంకలపల్లి
068205005094	చింతల రాజలక్ష్మి
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362905000548	రూపాలి మల్లేష్
శాఖ పేరు: హైదరాబాద్-డా.ఎఎస్‌రావు నగర్	
024405004879	సూరజ్ కుమార్ థాప
శాఖ పేరు : హైదరాబాద్-హాఫీగూడ	
006905007048	సునీల్ కుమార్ ముతినేని
006905007819	అనురాధ మంతెన
శాఖ పేరు: హైదరాబాద్-కళ్యాణ్‌నగర్	
111105000728	సరస్వతి బుగ్గవీటి
శాఖ పేరు: హైదరాబాద్-కావూరిహిల్స్	
112005000955	శివ సూర్య మోహన్
శాఖ పేరు: హైదరాబాద్-మియాపూర్	
111205000789	జానీ పాషా షేక్
శాఖ పేరు: హైదరాబాద్-నల్లకుంట	
037005005883	ప్రశాంత్ కుమార్ సేవెల్ల
శాఖ పేరు:హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007505012747	హరిచరణ్ వాసు నన్నూరి
శాఖ పేరు:హైదరాబాద్-సంతోష్‌నగర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
103505001674	సంజయ్ సింగ్
శాఖ పేరు: జగిత్యాల	
280805000304	అల్లాల రాజేందర్ రెడ్డి
280805000712	దిండు ప్రవీణ్ కుమార్
280805001677	[illegible]
280805001341	[illegible]
280805001391	[illegible] నవీన్
శాఖ పేరు: జనగాం	
070305007413, 070305009835	బదికె బాబు
070305007753	బానోతు రాజన్న
070305009217	రాజు ముప్పిడి
శాఖ పేరు: కరీంనగర్	
043805003344	జితేందర్ రెడ్డి తొగరు
శాఖ పేరు: కూకట్‌పల్లి-కెపిహెచ్‌బి 6ఫేజ్	
249105000727	గోపాల్ వి
249105000731	ముని భారత్ అర్దంకి
249105000730	పేరిచర్ల పృథ్వీ రాజు
శాఖ పేరు : కూకట్‌పల్లి-నిజాంపేట్	
180505000513	ఉదయ భాస్కర్ భైరవభొట్ల
శాఖ పేరు: కూకట్‌పల్లి-వివేకానందనగర్	
180605000836	బీతి సురేందర్ రెడ్డి
శాఖ పేరు: నర్సంపేట	
092105012645	రాజు బట్టు
092105016318	వీరన్న బానోతు
092105013098	గణేష్ బానోతు
092105015585	జాతోతు రమేష్
092105015680	సబావత్ శ్రీనివాస్
092105015955	రాజు జర్పుల
092105016023	జర్పుల వెంకన్న
092105016046	[illegible] గుగులోతు
092105016129	బాలు కొర్ర

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
092105016176	[illegible]
092105016240	శ్రీనివాస్ మాదం
092105018037	[illegible]
092105018057	[illegible]
092105012734	ధారావత్ అనిల్
శాఖ పేరు : పెద్దపల్లి	
068305005594	[illegible] శ్రీనివాస్
068305006258	[illegible]
068305009107	తిరుపతి నలిమాల
068305005905	[illegible] తిరుపతి
068305006389	[illegible]
068305009494	[illegible]
068305008962	[illegible] మల్లయ్య
068305010931	ఎలగనుంద్ల వెంకటేశం
068305011921	[illegible]
068305011964	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363205000619	జక్కని ఉమాశంకర్
363205000280	[illegible] శ్రీనివాస్
363205000544	[illegible]
363205000549	[illegible]
363205000604	కుమారస్వామి కోమటి
363205000610	[illegible]
363205000616	కాడె వంశీ
శాఖ పేరు : వరంగల్	
020105007769	పెండ్యాల సంతోష్‌కుమార్
020105007241	బింగి సతీష్
శాఖ పేరు : వరంగల్-ఖాజీపేట-రోడ్	
230305000232	శ్రావణ్‌కుమార్ సౌమిత్రి
230305000345	[illegible] సాయి వినయ్‌కుమార్
శాఖ పేరు : వరంగల్ JPN రోడ్	
092205003908	[illegible]

ఆగస్టు 28, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్/లుకు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 18.08.2017
ప్రదేశం : హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

'జిల్లా కేంద్రం వరంగల్ రోడ్డు కోటగండి వద్ద ఏర్పాటు చేయాలి'

దుగ్గొండి : జిల్లా కేంద్రం వరంగల్ రోడ్డు కోట గండి వద్ద కలెక్టరేట్ ఏర్పాటు చేయడంతో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రూరల్ జిల్లా కలెక్టరేట్ కొమ్మాల నుంచి కోట గండి మధ్యలో ఏర్పాటు చేయడంతో అందరికి సౌకర్యార్థంగా ఉంటుందన్నారు. 20న ఊకల్ క్రాస్ వద్ద ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో తరాలి రావాలని కోరారు.

'కౌలు రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

నర్సంపేట : కౌలు రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దారపు రమేష్ విమర్శించారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించిన అనంతరం తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులను అందించి బ్యాంక్‌ల ద్వారా పంట రుణాలు అందేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 14లక్షల మంది కౌలు రైతులు ఉంటే నేటికి ఒక్కరికి కూడా గుర్తింపు కార్డులు అందించ లేదన్నారు. వెంటనే కౌలు రైతులకు గుర్తింపు ఈ కార్యక్రమంలో నాడెం శివ, అన్నెబోయిన రాజు, గుజ్జుల రాజు, ఎల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

'గుడిసెవాసులకు ఇంటి నెంబర్లను కేటాయించాలి'


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నర్సంపేట : పట్టణంలోని గుడిసెవాసులకు ఇంటి నెంబర్లను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వినతి పత్రాన్ని నగర పంచాయతీ కమిషనర్ మల్లిఖార్జున స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఇంటి నెంబర్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం వర్షకాలంలో డ్రెయినేజీలు, రోడ్ల వసతి లేక గుడిసె కాలనీలోకి వర్షపు నీరు చేరి కాలనీవాసులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దోమల బెడద అధికమై సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. గుడిసెవాసుల కాలనీలో డ్రెయినేజీలు, రోడ్లు, నిర్మించడంతో పాటు ఇంటి నెంబర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సంజీవ, కూరెల్ల రమేష్, ఓడపల్లి రమేష్ పాల్గొన్నారు.

'అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి'

నర్సంపేట : కళాశాలలో నిర్వహించే అవగాహన సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హరిహరన్ అన్నారు. మండలంలోని లక్నెపల్లి శివారులోని బిట్స్ కళాశాలలో బేసిక్ ఎలక్ట్రానిక్స్ అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. కోర్ రంగంలో ఉద్యోగం సాధించుటకు అవగాహన సదస్సుల పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎలక్ట్రానిక్ సర్క్యూట్ డిజైన్, ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్ గురించి అవగాహన సదస్సుల్లో తెలుసుకునే అవకాశం విద్యార్థులకు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో సురేష్, మేనేజర్ యాదగిరి, ఈసీఈ విభాగాధిపతి ఆసియా సుల్తానా, కోఆర్డినేటర్ రుబినా, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యమపాశాలుగా విద్యుత్ తీగలు

గ్రామాల్లో చేతికందె ఎత్తుతో విద్యుత్ తీగలు
పట్టించుకోని శాఖాధికారులు

■ చెన్నారావుపేట

మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నా సంబంధిత విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని కోసవాడకు వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్నాయి. రైతులు పాకాల వాగు నుంచి కోసవాడ మీదుగా వరిగడ్డిని ట్రాక్టర్లల్లో తరలిస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగి వరిగడ్డి కాలిపోయిన సంఘటనలు ఉన్నాయి. అలాగే పాతమగ్దుంపురంలో చెరువు, పొలాలకు వెళ్లే విద్యుత్ లైన్ తీగలు చేతికి అందే ఎత్తులోనే ఉన్నాయి. అలాగే అమీన్‌పేట శివారు ప్రాంతాల్లోని పలు తండాల్లోను తమ చెలకల నుంచి వెళ్లే విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నా పట్టించుకునే నాథుడులేడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో గాలి వానలకు ఏ క్షణాన విద్యుత్ తీగలు తెగి మీద పడుతాయో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్‌శాఖాధికారులు చొరవ తీసుకొని వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే శిథిలాస్థకు చెందిన విద్యుత్ స్తంబాలను మార్చాలని పలువురు కోరుతున్నారు.


పాతమగ్దుంపురంలో చేతికందుతున్న తీగలు


అమీన్‌పేటతండాలో తీగలను చూపుతున్న రైతు

వేలాడుతున్న తీగలను సరిచేయాలి : దొంతి సుమన్‌గౌడ్, చెన్నారావుపేట

మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటి స్థానంలో నూతన స్థంభాలను ఏర్పాటు చేయాలి. విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలి.

ఎమ్మెల్యే సమక్షంలో పలువురి కాంగ్రెస్‌లో చేరిక

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వారిలో కంచరకుంట్ల నర్సింహారెడ్డి, అంజ్రె సురేందర్‌రెడ్డి, అనిల్, నాగరాజు, సురేందర్, రమేశ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌రావు, తొకల శ్రీనివాస్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

ముగిసిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా పీడీ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ, చెన్నారావుపేట మండలాలలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 29, 30 తేదీల్లో 63వ స్కూల్ ఫేడరేషన్ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐలయ్య, సరిత, సమ్మక్క, భిక్షపతి ఉన్నారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి


ఎల్‌ఈడీ వీధిలైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

చెన్నారావుపేట : ప్రస్తుత సమాజంలో ఉపాధి అవకాశలు సాధించలంటే ప్రతీ విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్‌లోని సెయింట్ థెరిసా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీడీఎఫ్ నిధులతో రూ,1లక్ష 50వేలతో పాఠశాలకు 10 కంప్యూటర్‌లను అందించామన్నారు. గ్రామానికి కావల్సిన సీసీ రోడ్లలను, హనుమాన్ దేవాలయంను నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

మహిళా కమ్యూనిటీ హాల్, ఎల్‌ఈడీ వీధి లైట్లు ప్రారంభం

మండలంలోని అమీనాబాద్‌లో సీడీఎఫ్ రూ.5లక్షల నిధులతో నిర్మించనున్న నూతన మహిళా కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి, తిమ్మారాయిన్‌పహాడ్ రూ.3లక్షల 60వేలతో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ వీధి లైట్లను ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు అశోక్, రవీందర్, జడ్పీటీసీ రాంరెడ్డి, సర్పంచ్ స్వర్ణరాజు, రాంబాబు, ఎంపీటీసీలు బాబుగౌడ్, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సాంబయ్య, జాన్‌పాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఎస్బీఐ ఎదుట కాంగ్రెస్ నాయకుల ఆందోళన

నెక్కొండ : నెక్కొండ ఎస్బీఐలో బ్యాంక్ మేనేజర్‌ను నియమించాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఆరు నెలలుగా బ్యాంక్ మేనేజర్ లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేష్, సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనేజర్‌లేని కారణంగా మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రుణాలు రూ.4.75 కోట్లు అందించక పోవడంతో మహిళా సంఘాలు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రైతులకు అందించాల్సిన పంట రుణాలు, వివిధ కార్పొరేషన్ రుణాలు సకాలంలో అందించడంలో బ్యాంక్ విఫలమైందన్నారు. వారం రోజుల్లో మేనేజర్‌ను నియమించకుంటే ఆందోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. అనంతరం మేనేజర్‌ను నియమించాలని కోరుతూ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, సురేష్, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య, హరిప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో స్వామివారి కల్యాణం

నర్సంపేట : నర్సంపేటలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో నిత్య కల్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ముడుంబై మాధవచార్యులు, శ్రీధరచార్యులు వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, సభ్యులు చింతల నిరంజన్, వేమిశెట్టి శ్రీనివాస్, మామిడాల కృష్ణయ్య, రామగోని సుధాకర్, వీరమనేని వెంకటేశ్వర్‌రావు దంపతులచే కల్యాణోత్సవ పూజలను నిర్వహించారు. వేడుకల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

హరితహారం మొక్కలను సంరక్షించాలి : డీఎంహెచ్‌వో

పర్వతగిరి : హరితహారం మొక్కలను సంరక్షించాలని డీఎంహెచ్‌వో అశోక్ ఆనంద్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే చెట్లుగా ఎదుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీదేవి, హెచ్‌ఈవో సత్యరాజ్, సిబ్బంది హేమలత, రజిత, సుజాత పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడలు

వర్ధన్నపేట : నేటి నుంచి మూడవ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ క్రీడలను మండల కేంద్రంలోని శివాని టెక్నోస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు క్రీడల కమిటీ ఛైర్మన్ ఎన్.రవీందర్‌గౌడ్, కన్వీనర్ తోట రాజయుగేందర్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ 19వ తేదీ నుంచి 21 వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 4గంటలకు ప్రారంభమయ్యే ఈ క్రీడోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు అరూరి రమేష్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, సీపీ సుధీర్‌బాబులు హాజరవుతున్నారన్నారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరయ్యే క్రీడాకారులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ సంఘం ల్యాబర్తి కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట : అంబేద్కర్ సంఘం ల్యాబర్తి గ్రామ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముండ్లపెల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా సంకినేని మధు, బడితపురం విష్ణు, ప్రధాన కార్యదర్శిగా సంకినేని చందు, కార్యదర్శిగా చిదుముల్ల ప్రశాంత్, కోశాధికారిగా సంకినేని కార్తీక్, సలహాదారులుగా సంకినేని జనార్ధన్, ఆకులపెల్లి చేరాలు, చిదుముల్ల దయాకర్, కాకర్ల ఎల్లయ్య, చిదుముల్ల గట్టయ్య, చిదుముల్ల అనిల్, బొక్కల సురేష్ ఎన్నికయ్యారు.

గ్రామగ్రామాన సర్వాయి పాపన్న జయంతి



నర్సంపేటలో సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నెక్కొండలో సర్వాయిపాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌడ కులస్థులు

నర్సంపేట : సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని పాకాల రోడ్‌లో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి కుమారస్వామి, కార్యదర్శి సాంబయ్య, రాజు, చంద్రమౌళి, కొంరయ్య, మల్లయ్య, జనార్ధన్, కృష్ణ, శ్రీనివాస్, ఐలుమల్లు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలకేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గోపా యువజన సంఘం అధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్, సంఘం అధ్యక్షుడు సట్ల రమేష్, ప్రదీప్‌గౌడ్, దిలీప్‌గౌడ్, సాగర్‌గౌడ్, రవిగౌడ్, లక్ష్మన్‌గౌడ్ పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ : మండల కేంద్రంలో సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు కారింగుల సురేష్‌గౌడ్, తాళ్లపెల్లి చెన్నకేశవులు, విశ్వనాథం, బుచ్చయ్య, సాంబయ్య, సారంగపాణి, సాంబయ్య, గోపాల్, వెంకన్న, అయిలయ్య, కొమురయ్య, సురేష్, విక్రం, శ్రీనివాస్, సాయన్న, మాధవ్, ఆనందం, రంజిత్ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేటలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గోపా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గోపా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, రమేష్ గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు స్వామిగౌడ్, సంతోష గౌడ్, సతీష్‌బాబు, సంఘం అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు చంద్రమౌళిగౌడ్, రమేష్, ఎల్లగౌడ్, నవీన్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : సర్వాయి పాపన జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండేటి సారంపాణి మాదిగ, ఈరెల్లి శ్రీనివాస్, ప్రదీప్, గిరి, ప్రభాకర్, శ్రవణ్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పర్వతగిరిలో...

పర్వతగిరి : మండలంలోని అన్నారంషరీఫ్ గ్రామంలోని సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడసంఘం నాయకులు పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఈరగాని సాంబయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యపై దృష్టి సారించాలి

జిల్లా సంక్షేమశాఖ అధికారి సబిత



పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి

పర్వతగిరి : బాలికల విద్యపై దృష్టి సారించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి సబిత అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో విద్యార్థినులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. బాలికలపై వివక్ష చూపకూడదని సూచించారు.

మండలంలోని దౌలత్‌గనర్ శివారు భూక్యాతండాలో శుక్రవారం ఐసీడీఎస్ అధికారులతో పాటు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు తండావాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను సాదలేమని అనిపిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

'పెండింగ్‌లోని ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

దుగ్గొండి : పెండింగ్‌లోని ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పార్థసారథి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తాళ్లపెల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ప్రవీన్, రాకేశ్, కార్యదర్శిగా మామునూరి వాసు, సభ్యులుగా విజయ్, కృష్ణ, రమేశ్, దిలీప్ ఎంపికయ్యారు.

విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాల పంపిణీ

నర్సంపేట టౌన్ : పట్టణంలోని మాంటీస్సోరీ హైస్కూల్‌లో శుక్రవారం ఎంఈవో కొర్ర సారయ్య మీజిల్లా, రూబెల్లా టీకాలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జగన్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఊర్మిళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి, నల్లబెల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్. వెంకటరమణ పలు కేంద్రాల్లో పర్యటించి, పర్యవేక్షించారు. వైద్యులు మహేందర్‌నాయక్, ప్రదీప్, దామోదర్‌రెడ్డి, సుదర్శన్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజు

దుగ్గొండి : మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండలంలోని దేశాయిపల్లికి చెందిన కొల్లూరి రాజును ఎంపిక చేసినట్లు శుక్రవారం గిర్నిబావిలో డివిజన్ యూత్ అధ్యక్షుడు వైనాల కార్తిక్ ఉత్తర్వులు జారీ చేయగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అందించారు. రాజు దేశాయిపల్లిలో వార్డు సభ్యుడిగా కొనసాగుతున్నాడు. రాజు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రకటిస్తున్న ఎమ్మెల్యే

'రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం'



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్

నర్సంపేట టౌన్ : రైతుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ప్రభుత్వం వారి సంక్షేమాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్ర ఆనంద్ అన్నారు. నర్సంపేటలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్‌లలో దళారీ వ్యవస్థను రూపుమాపి ఖరీఫ్ ముందే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈరెల్లి రాంచందర్, బాలకొంరు, రామ్మూరి, రాజు, నగేష్, రవి, పాల్గొన్నారు.

పెర్కవేడు గొర్లకాపర్ల సంఘం ఎన్నిక

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గొర్లకాపర్ల సంఘం కమిటీని ఎంపిక చేసినట్లు ఎన్నికల అధికారులు రేఖా, లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గొర్లకాపర్ల సంఘం గ్రామ అధ్యక్షుడిగా బండి కుమార్, ఉపాధ్యక్షుడిగా నిమ్మల కుమార్, ప్రధాన కార్యదర్శిగా సల్ల కొంరయ్య, కార్యవర్గ సభ్యులుగా చిన్నాల యాదగిరి, నిమ్మల రవి, రేణుక, వీరలక్ష్మి, యాకయ్య, కొంరయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ఉపేందర్, యాకయ్య, సోమయ్య, సుధాకర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



ఎండు గంజాయి పట్టివేత

శాయంపేట: అక్రమంగా నిల్వ ఉంచిన 34 కిలోల ఎండు గంజాయిని శుక్రవారం పట్టుకున్నామని ఎస్సై రాజబాబు తెలిపారు. కొప్పుల గ్రామంలో ఆకుల రాజయ్య తన వ్యవసాయ భూమిలో గంజాయిని సాగుచేసి ఇంటి వద్ద ఆరబోసి అమ్మడానికి సిద్దంగా ఉంచాడన్నారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామన్నారు. దీని విలువ రూ.1.70లక్షలు ఉంటుందన్నారు. తహసీల్దార్ వెంకటభాస్కర్ సమక్షంలో పంచనామా నిర్వహించి సీజ్‌చేసి రాజయ్యపై కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు.

తహసీల్దార్ ఎదుట 24 మంది బైండోవర్

నల్లబెల్లి: మండలంలోని బిల్యానాయక్‌తండలో గుడుంబా అమ్ముతున్న 24 మందిని తహసీల్దార్ రాజేంద్రనాథ్ ఎదుట ఎక్సైజ్ అధికారులు శుక్రవారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ శశికుమారి మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా తయారు చేయడంతో పాటు అమ్ముతున్న వారికి ముందస్తుగా శాఖ డిప్యూటి కమిషనర్ సురేష్‌రాథోడ్, సూపరింటెండెంట్లు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు అదేశాల మేరకు బైండోవర్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై శంకర్, హెచ్‌సీ సదానందం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

● పరకాల

జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : లై
నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి
జయశ్రీ : ఫిదా
అరవింద : జయ జానకీ నాయక

మార్కెట్ ధరలు (18-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	400	420
పచ్చిమిర్చి	200	220
దేశిచిక్కుడు	380	400
గోరుచిక్కుడు	280	300
క్యాబేజీ	200	220
కంద	300	320
బెండకాయ	200	220
ధాన్యం (100 కిలోలు)		
మక్కలు కొత్తవి (వ్యాపారస్తులు)	1360	1512
మినుములు	4628	4628
వేరుశనగ(1-4-2014 నుంచి)	2000	4200
కందులు కొత్తవి	2925	4280
పెసర్లు	3000	4650
పత్తి (వ్యాపారస్తులు)	4900	5240
పప్పులు క్వింటాల్‌కు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్ (బస్తాకు)	320	330
స్టీల్ (వైజాగ్)	4400	4550
టిఎంటి	3550	3650
నూనెలు కిలో...రూ.		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
కాటన్‌సీడ్	59.00	60.00
రైస్‌బ్రాన్	75.00	77.00
-బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం	30.100	
వెండి	41.000	
ధరలు		
నెక్ ధర 100 కోడిగుడ్లకు రూ. 312		

-వరంగల్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.


మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డీసీసీబీ పాలక వర్గానికి అందిన ఉత్తర్వులు

హన్మకొండ టౌన్ : హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలక వర్గాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర సహకార కమిషనర్ ఎం.వీరబ్రహ్మం జారీ చేసిన ఉత్తర్వులను బ్యాంకు అధికారులు సభ్యులకు అందజేశారు. ఈ నెల 16వ తేదీతో జారీ అయిన ఉత్తర్వులు గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులకు అందగా, శుక్రవారం 22మంది డీసీసీబీ పాలకవర్గ సభ్యులకు స్వయంగా అందజేశారు. రద్దు ఉత్తర్వులు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే స్పష్టమైన సమాచారం అందులో పేర్కొనలేదు. దీంతో ప్రత్యేక అధికారిగా నియామకమైన వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఎప్పుడు చార్జ్ తీసుకుంటారు, రద్దుఉత్తర్వులు వెంటనే అమలులోకి వచ్చినట్లేనా లేక ఏమైనా గడువుందా? అనే విషయమై డీసీసీబీ అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైన జంగా..

రద్దు ఉత్తర్వులు అందుకున్న పాలకవర్గ సభ్యులు మరోసారి కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు డైరెక్టర్లు భేటీ అయి కోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పదవీకాలం ఆరు మాసాలు ఉన్న సమయంలో రద్దు చేయకూడదని సహకార చట్టంలో ఉందని పేర్కొంటున్న సభ్యులు తమకు కోర్టులో న్యాయం జరుగుతుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు అందిన నోటీసులకు సమాధానం చెప్పకుండానే పాలకవర్గాన్ని రద్దు చేయడం సరికాదనే వాదనను వినిపిస్తున్నారు. కాగా, పాలక వర్గం పదవీ కాలం జనవరితో ముగియనుంది. మరో నాలుగు మాసాల పదవీ కాలం ఉండగా పలు అవినీతి ఆరోపణలపై పాలక వర్గం రద్దు కావడం చర్చనీయాంశమైంది.

ఎల్బీ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు

కాకతీయ కాలనీ(హన్మకొండ) : వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో 2017-18 ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఎన్‌సీసీ, ఆర్మీ(బాలుర) ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్‌రావు ఎన్‌సీసీ యువతకు ఓ రోల్ మోడల్ అని అన్నారు. కష్టపడి సాధించుకున్న ఎన్‌సీసీ సీటును ఇష్టంతో పూర్తి చేసి తమ ప్రతిభ చాటుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తెలంగాణ బెటాలియన్ సుబేదారి మేజర్ యశ్వంత్ సింగారే, హవల్దార్ మేజర్ వీరాంజనేయులు, హవల్దార్ మేయర్ మంగేష్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ సదానందం, సీనియర్ అండర్ అధికారి కె.నరే శ్, యు. వినయ్‌కుమార్, అఖిల్, దినేష్, 400 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలి

న్యాక్ గ్రేడ్ కోసం కృషి చేయాలి

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి


సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

కాళోజీ జంక్షన్(హన్మకొండ): రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలని ఉప ముఖ్యమంత్రి కడియంశ్రీహరి అన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, జేసీ దయానంద్, కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్నలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో వర్సిటీ విద్యా వ్యాప్తి కోసం 2017-18 సంవత్సరానికి రూ.420కోట్లు కేటాయించామని చెప్పారు. ఓయూకురూ.200కోట్లు, కేయూకు రూ.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు గాను 1,551 అధ్యాపక పోస్టులను మంజూరీచేసి భర్తీ చేసే ప్రక్రియ చేపట్టామని కడియం శ్రీహరి తెలిపారు. ఈ ఏడాది 1,051 పోస్టులు, వచ్చే ఏడాది 490 పోస్టుల భర్తీ చేస్తామని తెలిపారు. న్యాక్ గుర్తింపుకోసం గ్రూపు రాజకీయాలు వీడి సమష్టిగా పనిచేయాలని హెచ్చరించారు. వర్సిటీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం స్థానంలో ఉస్మానియా వర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సెంటినరీ బ్లాక్ పేరుతో నూతనభవనం నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. రూ.10కోట్ల ఖర్చుతో 1,500 మంది కూర్చొనే విధంగా ఆడిటోరియం భవనం, రెండు కాన్ఫరెన్స్ హాల్స్‌తో పాటు ఇతర సౌకర్యాలు ఉండేట్లు భవనం నిర్మించేందుకు రెండు నెలల్లో ప్రతిపాదనలు, డీపీఆర్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ దయానంద్‌ను కడియం ఆదేశించారు. నిట్, ప్రైవేట్ కన్సల్టెన్సీ సహాయంతో డీపీఆర్ సిద్ధం చేయిస్తామని జేసీ చెప్పారు. రాష్ట్రంలో ఉస్మానియా, కేయూలతో పాటు జేఎన్‌టీయూ న్యాక్ గ్రేడ్ కోసం ఈ నెలలోనే బృందం పర్యటన ఉందని తెలిపారు. అంతకు ముందు ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో కలియతిరిగారు. శిథిలావస్థకు చేరిన ఆడిటోరియంలోనూతన భవనం నిర్మించేందుకు అధికారులతో అప్పటికప్పుడు చర్చించారు. భవనం లోపల కుర్చీలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులతో భవనం ప్రస్తుత స్థితిని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ బి.వీరేందర్, కార్పొరేటర్ జోరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖండాంతరాలు దాటిన ప్రేమ

కాజీపేట అబ్బాయి..ఇంగ్లాండ్ అమ్మాయి

కాజీపేట చర్చిలో ఒక్కటైన ప్రేమజంట


గుర్రపు బగ్గీలో ఊరేగుతున్న నూతన దంపతులు కిరణ్‌కుమార్, రిబెక దొడ్డాస్

కాజీపేట (వరంగల్ అర్బన్ జిల్లా) : కాజీపేట అబ్బాయి... ఇంగ్లాండ్ అమ్మాయి... మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇరువైపులా పెద్దలను ఒప్పించారు. ఈ క్రమంలో కాజీపేటలోని ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో శుక్రవారం ఒక్కటయ్యారు. వివరాల్లోకి వెళితే... కాజీపేట దర్గాకుచెందిన మరియన్న-ఆరోగ్యమ్మల కుమారుడు మాదాను కిరణ్‌కుమార్ కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసి అక్కడే జాబ్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన స్టీఫెన్ దొడ్డాస్-నాన్సీక్లేరీల ఏకైక కూతురు రిబెక దొడ్డాస్ కూడా ఆస్ట్రేలియాలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసి ఓప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తోంది. ఈ క్రమంలో వీరిద్దరు తమ తమ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో నిత్యం కలుసుకునే వారు. ఈ స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు పెళ్లిచేసుకుందామని నిశ్చయించుకోగా ఇరుకుటుంబాలు అంగీకరించలేదు. అయినా మూడు సంవత్సరాలుగా ఇరుకుటుంబాల పెద్దలను ఒప్పించారు ఈ ప్రేమికులు. మొత్తంగా ఇరువురు పెద్దల సహకారంతో శుక్రవారం కాజీపేట ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో క్రైస్తవ మతాచారం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి ఇరువురి కుటుంబీకులు, పెళ్లికొడుకు, పెళ్లికూతురు స్నేహితులు హాజరై వధూవరులు ఆశీర్వదించారు. చర్చి ఫాదర్ బాలశౌరి క్రైస్తవ మతం ప్రకారం వివాహం చేశారు.


పెళ్లి కూతురు రిబెక దొడ్డాస్‌కు తాళి కడుతున్న కిరణ్‌కుమార్

నగరంలో ఊరేగింపు..

వివాహం అనంతరం ఇరువురు కుటుంబాలు బ్యాండ్ మేళాలో డ్యాన్సులు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా పెళ్లికూతురు తరుపు బంధువులు ఇంగ్లాండ్ వాసులు, మహిళలు, యువకులు, బ్యాండ్ మేళాలో రెండు గంటలు స్టెప్పులేస్తూ ఎంజాయ్ చేశారు.

వరంగల్ సిటీ ఎంతో అద్భుతం..

- స్టీఫెన్ దొడ్డాస్ (పెళ్లికూతురు తండ్రి)

నా కూతురు ఇండియన్ వాసుడైన కిరణ్ కుమార్‌ను పెళ్లి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. కూతురు పెళ్లి కోసం రెండు రోజులక్రితం వరంగల్‌కు వచ్చా. ఇక్కడ వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి చూశా... చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇంకా మూడు రోజులు ఇక్కడే ఉండి వరంగల్‌సిటీ మెత్తం నా కుటుంబానికి చూపిస్తా.

చురుకుగా వెల్‌నెస్ సెంటర్ పనులు

ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ఏర్పాటు

హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో కొనసాగుతున్న పనులు


కొనసాగుతున్న వెల్‌నెస్ సెంటర్ పనులు

హన్మకొండ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయులకు ఉచిత అవుట్‌పేషెంట్(ఓపి) సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకానికి సంబంధించిన వెల్‌నెస్ సెంటర్(ఆరోగ్యకేంద్రం)పనులు చురుకుగా సాగుతున్నాయి. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 14 వెల్‌నెస్ సెంటర్లకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వరంగల్ అర్బన్‌జిల్లాలోని ప్రసూతి ఆస్పత్రి ప్రాంగణంలోని డిస్ట్రిక్ట్‌ట్రైనింగ్ సెంటర్ భవంతిలో ఏర్పాటు చేస్తున్నారు. దసరా నాటికి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈవెల్‌నెస్ సెంటర్‌లో పాత్రికేయులు, ప్రభుత్వ ఉద్యోగులు అత్యవసర వైద్య కేసులలో నేరుగా వెళ్ళి ఆరోగ్య కార్డులు చూపించి వైద్య సేవలు పొందవచ్చు.

అవుట్ పేషెంట్ చికిత్సలు..

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వెల్‌నెస్ సెంటర్‌లో పలు రకాల అవుట్ పేషెంట్(ఓపి) చికిత్సలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రాథమిక పరీక్షలు వైద్య పరీక్షలు చేసి ప్రత్యేక పరీక్షల కోసం రెఫర్ చేస్తారు. అదేవిధంగా మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు రోగులకు అందించనున్నారు. అందుబాటులో లేని ప్రత్యేక పరీక్షల కోసం అనుసంధానం చేసుకోబడిన పరీక్షా కేంద్రాలకు పంపిస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌కు సంబంధించిన అధికారాలు, అధికారులు, నిర్వహణ బాధ్యతలు మొత్తం ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఈజేహెచ్‌ఎస్ హైదరాబాద్ పర్యవేక్షించనున్నారు. మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు, ఇతర వైద్య ఉపకరణాలు అన్ని టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ, సీజీహెచ్‌ఎస్, ఈఎస్‌ఐ, ఎన్‌ఐఎంఎస్ ద్వారా సమకూరుస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రూ.34.02కోట్లు, మందుల కోసం రూ.91కోట్లు, అవుట్ పేషెంట్ చికిత్సల కోసం రూ.45.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

సెంటర్‌కు మంజూరైన పోస్టులు..

ఈ వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రభుత్వం 45 పోస్టులను మంజూరు చేసింది. అందులో ఎంబీబీఎస్-03, స్పెషలిస్టులు(ఆర్థో, కార్డియాలజిస్టు తదితరులు)-03, అప్తమాలజిస్టు-01, జనరల్ మెడిసిన్-01, గైనకాలజిస్టు-01, జనరల్ ప్రాక్టిషనర్-01, డెంటల్ డాక్టర్స్-04, పిడియాట్రిషన్-01, రేడియాలజిస్టు-01, ఫిజియో థెరపిస్టు-02, బయోకెమిస్ట్-02, మైక్రో బయాలజిస్టు-02, ల్యాబ్ యూఎస్‌జీ(అల్ట్రా సౌండ్)-01, ఫార్మసిస్టు-03, ల్యాబ్ టెక్నిషియన్-04, రేడియోగ్రాఫర్-01, జీఎన్‌ఎం(నర్సు)-03, కంప్యూటర్ డాటాఎంట్రీ-04, డెంటల్ అసిస్టెంట్-02, వార్డుబాయ్-03, ఎలక్ట్రిషియన్-01, ఎగ్జిక్యూటివ్ హెచ్‌ఆర్-01 పోస్టులు ఉన్నాయి.

హేమాచలుడి సన్నిధిలో దేవాదాయ శాఖ మంత్రి సతీమణి



ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి సతీమణి

మంగపేట (జయశంకర్ జిల్లా) : జిల్లాలో మరో యాదాద్రిగా పేరు గాంచిన మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘావాచార్యులు, ముక్కమళ్ల రాజశేఖరశర్మతో పాటు అర్చక బృందం ఆమెకు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. స్వామి వారికి తిలా, తైలాభిషేకాలు చేయించి శేషవస్త్రాలను అలంకరించి దర్శనం గావించారు. లక్ష్మీనృసింహ స్వామి దర్శనానంతరం విజయలక్ష్మి అమ్మవార్లయిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిలకు పూజలు చేసి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చక బృందం ఆమెకు స్వామి వారి విశిష్టత, చరిత్రను వివరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరంచింతామణి జలధారల వద్దకు వెళ్లి పరిశీలించారు.

జయశంకర్ జిల్లాలో భారీ వర్షాలు

● ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు ● పలుచోట్ల వాహనాల రాకపోకలు బంద్



కన్నాయిగూడెం మండలంలో సప్తవాగును దాటుతున్న ప్రజలు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం రాత్రి, శుక్రవారం పలుచోట్ల భారీ వర్షాలు పడ్డాయి. గణపురం మండలంలో మోరంచ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగవతలి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కన్నాయిగూడెంలోని కంతనపల్లి గ్రామసమీపంలో సప్తవాగు ప్రధానరోడ్డుపై ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రవాణా సాకర్యం నిలిచిపోయింది. అలాగే మహాముత్తారం మండలం కనుకునూర్ వద్ద గల వాగు నిండుగా ప్రవహిస్తోంది. జిల్లాలో పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని మంగపేట, కాటారం, గణపురం, ఏటూరునాగారం, కన్నాయిగూడెం,మహాముత్తారం, ములుగు మండలాల్లో వర్షం ప్రభావం అధికంగా ఉంది.

చేనేత రంగం అభివృద్ధికి కృషి

రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్



మాట్లాడుతున్న చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్ తెలిపారు. మహదేవపూర్ మండలాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన సమీపంలోని అడవుల్లో ఉన్న మల్బరీ నర్సరీల్లో పట్టుపురుగుల పెంపకాన్ని పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. అనంతరం టస్సర్ కాలనీకి వెళ్లి కార్మికులు టస్సర్ బట్టల్ని నేస్తున్న యంత్రాలను చూసి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున చేనేత కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పిన ఏడీ మదన్‌మోహన్ దసలి పట్టు దుస్తులు నేస్తున్న నేత కార్మికులకు 5 స్టాల్స్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో టస్సర్ దుస్తులకు మరింత ప్రచారం కల్పించినట్లు అవుతుందని ఆయన ప్రకటించారు. టస్సర్ కార్మికులకు సోలార్ యంత్రాలతో పాటు అద్దకానికి డ్రైయింగ్ మెషిన్‌లు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ చేతితోనే దారం తీసే విధానం కొనసాగుతోందని, 75 శాతం సబ్సిడీపై దారం తీసే బునియా మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.10వేలు ఉండే ఈ మిషన్‌కు రూ.2,500 చెల్లిస్తే సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉత్తాడ నేత కార్మికులకు నిలయమని, అక్కడికి తీసుకెళ్లి చేపడుతున్న పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. తమకు మరిన్ని షెడ్ల నిర్మాణం చేయాలని కార్మికులు కోరగా స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధును కలవగా చేనేత కార్మికులకు అన్ని రకాల సహాయం ప్రభుత్వం తరపున చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ కరీంనగర్ ఏడీ దేవేందర్, వరంగల్ అర్బన్ ఏడీ మురళీధర్‌రెడ్డి, మహదేవపూర్ సెరికల్చర్ ఆఫీసర్ మహేందర్, టెక్నికల్ అసిస్టెంట్ బాపు, సిద్దేశ్వర టస్సర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గొర్రె బాపు, గోరెంటల వీరయ్య పాల్గొన్నారు.

కేసముద్రంలో మొక్కజొన్నల లారీ పట్టివేత

అక్రమంగా విక్రయించేందుకు నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్



కేసముద్రం మార్కెట్‌లో పోలీసులు పట్టుకున్న మొక్కజొన్నల లారీ

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు మొక్కజొన్నల లోడుతో వచ్చిన ఓ లారీని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న 250 క్వింటాళ్ల మొక్కజొన్నల విలువ రూ.4లక్షల వరకు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మార్కెట్‌కు ఉదయం వేళ లారీలో లోడు తీసుకువచ్చిన డ్రైవర్ సరుకు అందులో ఉండగానే కొంతమందితో బేరసారాలు సాగించాడు. లారీ నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్ వేసి మరో నెంబరు ఉండడంతో యార్డులోని ఒకరికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో మార్కెట్‌కు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా సదరు డ్రైవర్ ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన అన్నవరపు భాస్కర్‌గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. లారీకి యజమానిసైతం భాస్కరేనని, ఫైనాన్స్ డబ్బులు చెల్లించకుండా తప్పించుకునేందుకు ఇలా నెంబరు ప్లేట్ మార్చుకుని తిరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు చెప్పారు. ఇటీవల తొర్రూరు వద్ద జరిగిన హత్య కేసులో భాస్కర్ అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చినట్లు తెలిపారు. అయితే మొక్కజొన్నల లోడు కోదాడ నుంచి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు లారీ లోడు రాగానే ఒకరిద్దరు శాంపిల్స్ తీసుకువెళ్లినట్లు తెలియడంతో మార్కెట్ కార్యాలయంలోని సీసీ వీడియో ఫుటేజిని ఎస్సై పరిశీలించారు.

ప్రభుత్వాన్ని మార్చే సమయం వచ్చింది

తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి: తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీని మార్చే సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాన్ని మార్చడానికి వెనుకడుగు వేసేది లేదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో శుక్రవారం తెలంగాణ ఇంటి పార్టీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధించడమే ఏకైక లక్ష్యంగా తమ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణలో పేదలకు, బడుగులకు, బలహీన వర్గాలకు, ఉద్యమకారులకు గౌరవం లేదని, మరో ప్రత్యామ్నాయ పార్టీ కావాలన్నారు. దళితులు, అట్టడుగు వర్గాల వారందరూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబం డ్రగ్స్, ఇసుక మాఫియా లాంటి అడ్డాగా మారిందన్నారు. వచ్చే ఐదేళ్ల వరకు తన కొడుకైన కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అంటాడని, ఆయన కూడా తన కొడుకు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటాడని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ పార్టీకి చెక్‌పెట్టే దమ్మున్న పార్టీ తమదేనని, అన్నివర్గాలు కలిసి కట్టుగా పోరాడితే విజయం సాధించవచ్చునని ఆయన తెలిపారు.

ఢిల్లీలో కేజ్రీవాల్, కేరళ, త్రిపురలో కమ్యూనిస్టు పార్టీలు, బహుజన పార్టీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోరాటాల ద్వారానే అధికారాలు సాధించాయని చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. అలాగే వారి పోరాటాలను, సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా వెనుకడు వేయకుండా తెలంగాణ ప్రభుత్వంపై పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అద్దెకొంప మాదిరిగా తయారైందని, ఆ పార్టీలో దొంగలను, ద్రోహులను చేర్చుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పడకముందు అందరం కలిసి ఇంటి పార్టీలాగా కొట్లాడుదామని చెప్పిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచిపోయారని అన్నారు. కాగా, శంకర్ చౌహాన్ బృందాన్ని చెరుకు సుధాకర్‌రెడ్డి పార్టీలో చేర్చుకున్నారు. ఈసమావేశంలో మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఏపూరి సోమన్న, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సారయ్య మృతదేహం

విధి నిర్వహణలో ఏఎస్సై మృతి

మంగపేట(జయశంకర్ జిల్లా): మంగపేట ఏఎస్సై దోబె సారయ్య (65) శుక్రవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన దోబె బుచ్చయ్య-ఎల్లమ్మ దంపతుల కుమారుడైన సారయ్య 1984 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్‌గా, హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించారు. సారయ్య రెండేళ్ల క్రితం ఏఎస్సైగా పదోన్నతిపై మంగపేటకు వచ్చారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తుండగా ఛాతినొప్పి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి పోలీసులు వెంటనే 108 వాహనంలో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా, సారయ్య అత్తగారి గ్రామమైన ములుగు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని పంచోత్కులపల్లిలో సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ఏఎస్సై సారయ్యకు భార్య సమ్మక్క, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సారయ్య మృతదేహాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, సీఐ దూరిశెట్టి రఘుచందర్, స్థానిక ఎస్సై అరికూటి మహేందర్ యాదవ్, కానిస్టేబుళ్లు, సిబ్బంది సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

'ఇండెన్ గ్యాస్ వినియోగదారులు సిలిండర్ పొందాలి'

పరకాల : ఇండెన్ గ్యాస్ కలిగి ఉన్న వినియోగదారులు రెండో సిలిండర్ పొందవచ్చునని ఆర్ఆర్ ఇండెన్ గ్యాస్ పంపిణీ దారుడు రమేష్ ఓ ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. గతంలో అనేకమంది లబ్ధిదారులు దీపం పథకంలో సింగిల్ సిలిండర్ కనెక్షన్ పొంది ఉన్నారని, వారు ఇప్పుడు రెండో సిలిండర్ పొందవచ్చునని తెలిపారు. వినియోగదారులు ఒరిజినల్ గ్యాస్ కాగితాలు, ఆధార్ జిరాక్స్ అందజేస్తే రూ.1450కి గ్యాస్ రీఫిల్‌ను అందిస్తామన్నారు.

ఊరూరా సర్వాయి పాపన్న జయంతి



మాట్లాడుతున్న గోపా పరకాల అధ్యక్షుడు రజనీకాంత్

పరకాల : పట్టణంలో గోపా ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పరకాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెలమవాడలో విద్యార్థులకు మధ్యాహ్నభోజన ప్లేట్లను, వాటర్ బాటిళ్లను శుక్రవారం గోపా ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం స్థానిక విశ్రాంతి ఉద్యోగులు భవన హాల్‌లో టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన నారగోని వాస్తవ్, తాళ్లపల్లి పద్మ, దూలం అంకితలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపా పరకాల అధ్యక్షుడు మార్క రజనీకాంత్, రాష్ట్ర గౌడసంఘం ఉపాధ్యక్షుడు యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, బైరగోని రాజేందర్, ఆకుల అశోక్, చిర్ర సంతోష్, ఎ.సాంబమూర్తి, మామిడి రమేష్, బండి ఆగయ్య, రాంబాబు, రాజేందర్, రాధాకృష్ణ, హరినాథ్, చిర్ర అశోక్, తిరుపతి, కామిడి సతీష్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

◆ ఆత్మకూరులో..

ఆత్మకూరు : గౌడ కులంలో జన్మించిన సర్వాయిపాపన్న అన్ని కులాల వారికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచారని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గండు రామకృష్ణగౌడ్ అన్నారు. పెద్దాపురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో సర్వాయిపాపన్న జయంతిని గౌడ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తీర్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. సర్వాయిపాపన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మండ సుష్మగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం గౌడ్, వైస్ ఎంపీపీ జనగాం రాజుగౌడ్, మండల అధ్యక్షుడు కక్కెర్ల సాంబయ్యగౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం



పెద్దకోడెపాకలో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

◆ శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాకలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను తెలంగాణ గౌడ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు మాట్లాడుతూ నైజాం నవాబులకు ముచ్చెమటలు పుట్టించిన వ్యక్తిఅని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తితో తీసుకొని అందరూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు తడుక సతీష్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తడుక ఈశ్వర్, తడుక రాజు, నాగరాజు, సందీప్, నవీన్, శ్రీను, శంకర్, వెంకటేష్, అఖిల్, సాయికృష్ణ పాల్గొన్నారు.

దామెరలో..

దామెర : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఉద్యమ నేపథ్యాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గండు రామకృష్ణగౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఊరుగొండలోని గౌడ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూపాపన్నగౌడ్ పేదల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ముందుగా సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోరుకొప్పుల సదానందంగౌడ్, గండు సంపత్, విశ్వనాథం, కిషోర్, వెంకటేశ్వర్లు, రాజు, సాంబయ్య పాల్గొన్నారు.

'టెక్స్‌టైల్ పార్క్‌పై రాజకీయాలు వద్దు'

సంగెం : మండలంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ నిర్మాణంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేసి, ఉపాధి అవకాశాలపై దెబ్బతీయవద్దని టీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తెరపల్లి దామోదర్ కోరారు. సంగెంలో శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం భూములను అందించిన వారికి నిర్మాణం కంటే ముందుగా.. ఉద్యోగాలు కల్పించాలనడం కాంగ్రెస్ పార్టీ నేత ఇనగాల వెంకట్రాంరెడ్డి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాగృతి రాష్ట్ర నాయకుడు జున్న రాజు, బాబు, యార రంజిత్, కొంగర పూర్ణచందర్, శ్రీకాంత్, కుంటపల్లి ఎంపీటీసీ నర్సిరెడ్డి, నిమ్మన బోయిన ఐలయ్య పాల్గొన్నారు.

'అందరూ మొక్కలు నాటాలి'



సింగరాజుపల్లిలో మొక్కను నాటుతున్న డీఎఫ్‌వో పురుషోత్తం

దామెర : సమాజంలో అందరు బాధ్యతగా మొక్కలను నాటాలని డీఎఫ్‌వో పురుషోత్తం కోరారు. సింగరాజుపల్లిలోని శ్మశాన వాటిక ప్రాంతంలో శుక్రవారం ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ కప్పకాయల లక్ష్మీరవీందర్, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి రీజినల్ ఆఫీసర్ ఉప్పుల సంతోష్, ఎంపీపీ గోపు మల్లికార్జున్, గిర్దావర్ షఫీఅహ్మద్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుజ్జుల ప్రేమ్‌రావు, ఎఎస్ఐ (ఫారెస్ట్) సతీష్, పరకాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జంగం రాణి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కప్పకాయల రవీందర్, జాగృతి అధ్యక్షురాలు అరుణ, వీఆర్‌వో నర్సింహులు పాల్గొన్నారు.

'గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

సంగెం : గీత కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం రూ.వేలాది ఖర్చుతో తాటి, ఈత మొక్కలను నాటుతున్నదని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ కరుణశ్రీ చెప్పారు. శుక్రవారం ఎల్గూర్ రంగంపేటలో గ్రామ గీత కార్మికులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడారు. హరితహారంలో భాగంగా తాటి, ఈత మొక్కలను నాటుతున్నామన్నారు. ప్రతీ గీత కార్మికుడు తనవంతుగా 10 ఈత, 10తాటి మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ, సిబ్బంది రాజేష్, బహదూర్, శేఖర్, గీత కార్మికులు పాల్గొన్నారు.



ఎల్గూర్ రంగంపేటలో మొక్కలను నాటుతున్న ఎక్సైజ్ సిబ్బంది

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

• కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్

వరంగల్ రూరల్ : ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ తెలిపారు. జాతీయ శిక్షణ పాలసీ-2012లోభాగంగా జిల్లాలలో పని చేస్తున్న జిల్లా, మండలస్థాయి అధికారులందరికీ మెరుగైన సేవలు అందించడానికి శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా హన్మకొండలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల, బొల్లికుంట ఆవరణలో గల ఆడిటోరియంలో మూడు రోజులపాటు తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అధికారులందరు తప్పకుండా అన్ని మాడ్యూల్స్‌ను 60రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నింటిని లక్ష్యంగా పెట్టుకొని, దానిని సాధించుకోవడానికి కావల్సిన నైపుణ్యాలను ఈ శిక్షణ ద్వారా మెరుగుపర్చుకోవాలన్నారు. ఉద్యోగులు ఈ -లర్నింగ్ శిక్షణలోని 15 మాడ్యూల్స్‌లోని అంశాలపై అవగాహన పెంపొందించుకుంటూ ప్రశ్నలకు సమాధానాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని.. ప్రతిభ చూపిన వారికి ఈ లర్నింగ్ సర్టిఫికెట్ లభిస్తుందని, ప్రతీ ఉద్యోగి ఈ లర్నింగ్ సర్టిఫికెట్ పొందేలా కృషి చేయాలన్నారు. జేసీ హరిత మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు శిక్షణ తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో కె.సామ్యూల్, డీఈవో నారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ అధికారి ఎం.కుమారస్వామి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్, వ్యవసాయ శాఖ జేడీ ఉష, పశుసంవర్ధక శాఖ జేడీ వెంకయ్యనాయుడు, ఆర్డీవో మహేందర్‌జీ, స్పోర్ట్స్ అధికారి శివకుమార్, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు అందుబాటులో

'నిన్నటి నేపథ్యం-రేపటి సంకల్పం'

వరంగల్ రూరల్ : రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాశాఖ ద్వారా బంగారు తెలంగాణ దిశగా 'నిన్నటి నేపథ్యం.. రేపటి సంకల్పం' పేరిట సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2017 పుస్తకాలు జిల్లాలో చీఫ్ ప్లానింగ్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లలో సాధించిన అభివృద్ధి, చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పూర్తి వివరాలు ఈ పుస్తకంలో పొందుపర్చాలని తెలిపారు. ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉపయోగకరంగా ఉంటుందని.. ఈ మేరకు ఈ పుస్తకం రూ.150లకు కొనుక్కోవచ్చున్నారు. వరంగల్ అర్బన్ కలెక్టరేట్, ప్రగతి భవన్‌లోని చీఫ్ ప్లానింగ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు

'పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించాలి'

వరంగల్ రూరల్ : మీజిల్స్, రుబెల్లా టీకాలను 9నెలల నుంచి 15ఏళ్ల వయసు పిల్లలందరికీ వేయాలని కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ ఆదేశించారు. మీజిల్స్ రుబెల్లా టీకాలపై సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో లక్షా 51వేల 172మంది 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు ఉన్నారని, ప్రతీ ఒక్కరికీ ఖచ్చితంగా టీకా వేయాలని తెలిపారు. అంగన్‌వాడీ, పాఠశాలలకురాని పిల్లలను సైతం గుర్తించి.. టీకాలను వేయాలని గ్రామాల వారిగా 100శాతం పిల్లలకు టీకాలు వేసి పిల్లలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంఅండ్ హెచ్‌వో అశోక్‌ఆనంద్, డీఈవో నారాయణరెడ్డి, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

21నుంచి ఎస్సీ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

శాయంపేట : మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21వతేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న కొత్తగట్టుసింగారం, తహరాపూర్, గట్లకానిపర్తి, 22న మైలారం, పెద్దకోడెపాక, 23న వసంతాపూర్, పత్తిపాక, ప్రగతిసింగారం, గంగిరేణిగూడెం, 24న శాయం పేట, కాట్రపల్లి, రాజుపల్లి, నేరేడుపల్లిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు బయోడేటా ఫారంపై ఫొటో అంటించి ఆన్‌లైన్ ఫారం, ఆదాయం, కుల, నివాసం, ఆధార్, ఆహార భద్రత కార్డుజిరాక్స్‌లను రెండు సెట్లతో గ్రామసభకు హాజరుకావాలని ఆమె కోరారు.


'20న ఉద్యమకారుల ఆత్మీయ పలకరింపు'

గీసుగొండ : తెలంగాణ ఉద్యమంలో అనేక కష్టనష్టాలకు ఓర్చి ఉద్యమాన్ని ఉధృతం చేసి కొనసాగించిన టీఆర్ఎస్ తొలితరం నాయకులకు ప్రభుత్వంలో గుర్తింపు లేకుండా పోయిందని గీసుగొండ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న టీఆర్ఎస్ నాయకుడు గంగుల రమేష్‌ను ఉద్యమ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈనెల 20న ఉద్యమకారుల ఆత్మీయ పలకరింపు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నిరాధరణకు గురైన ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట నాయకులు రమేష్, సునీల్, గజ్జి రాజు, రఘు, నర్సింగరావు, రమేష్, సందీప్, రామారావు, పరుశరాములు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఆర్ఐ హేమానాయక్

శాయంపేట : ఆర్ఐగా హేమానాయక్ శుక్రవారం విధుల్లో చేరారు. ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఆర్ఐగా పనిచేస్తున్న నూతనప్రసాద్ కలెక్టరేట్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు.







అపురూప బంధాలను, మధురమైన క్షణాలను అజరామరం చేసేది ఫొటో. ఒకప్పుడు ఆల్బమ్‌లలో ఫొటోలు కలకాలం వుండేవికాగా, ఇప్పుడు కంప్యూటర్లలో, సెల్‌ఫోన్లలో ఒదిగిపోతున్నాయి. తీసిన మరుక్షణంలోనే ప్రపంచంలోని ఏ మూలకైనా వెళ్లిపోతున్నాయి. సాంకేతికత తెచ్చిన అనేక మార్పులు ఫొటోగ్రఫి ప్రాధాన్యతను అనూహ్యంగా పెంచాయి. రెండు దశాబ్దాల క్రితం వరకు పెద్ద పెద్ద నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఫొటోగ్రఫీ నేడు భారీ పరిశ్రమగా విస్తరించి పోయింది. స్మార్ట్‌ఫోన్‌ల పుణ్యమా అని గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫొటో అందుబాటులోకి వచ్చింది. జర్మన్, జపాన్ దేశాల ఫొటో టెక్నాలజీ అనూహ్యంగా విస్తరించిన పోయిన నేపథ్యంలో కలర్ ల్యాబ్‌లు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ ప్రచార మాధ్యమంగా ఫొటోగ్రఫీ విరాజిల్లుతోంది. డిజిటల్ కెమెరాలు, స్టూడియోలు ప్రత్యేక ఉనికిని చాటుకుంటున్నాయి.





జ్ఞాపకాల పరిమళం ఫొటో..

- ప్రతి ఒక్కరి జీవితంతోనూ పెనవేసుకున్న బంధం
- కాలానుగుణంగా మారుతున్న ఫొటోగ్రఫీ
- స్మార్ట్‌ఫోన్లతో విస్తృతమైన ఆదరణ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం

వరంగల్ కల్చరల్

ఒకప్పుడు భారీ సైజ్ కెమెరాల్లో ఫిల్మ్ లోడ్ చేస్తే మహా అయితే 36 నుంచి 38 వరకు బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు వచ్చేవి. ఈ ఫిల్మ్‌ను ల్యాబ్‌లో డెవలప్ చేయించి ప్రింట్లను తీసుకునే విధానం గతంలో అవలంభించే వారు. పాత కెమెరాల్లో ఫిల్మ్ ఉపయోగించి తీసిన ఫొటోలు తక్కువ లైట్ కారణంగా లోపాలతో వున్నా వినియోగదారులు సర్దుకుపోయేవారు. అయితే దీనికి భిన్నంగా డిజిటల్ కెమెరాలు విస్తరించడంతో ఒక చిప్ మెమోరి ద్వారా 300 నుంచి వెయ్యి ఫొటోల వరకు ఇమేజ్‌లను తీసుకొని కంప్యూటర్లలో వేసుకొని నచ్చిన ఫొటోలను నిమిషాల్లో ఇష్టమొచ్చిన సైజ్‌లో నచ్చిన విధంగా ప్రింట్లు పొందే అవకాశం పెరిగి పోయింది.

అంతేగాక రూ. 50 వేల విలువైన కెమెరా, చిన్న ప్రింటర్ ఆధారంగా పాస్‌పోర్టు మొదలు పెద్ద సైజ్‌లో ప్రింట్లను అప్పటికప్పుడు అందించే విధానం అందుబాటులోకి వచ్చింది. అనంతరం లేజర్ టెక్నాలజీ విస్తరించడంతో నగరాల్లోనే గాక పెద్ద పెద్ద గ్రామాల్లోనూ ఫొటో స్టూడియోలు విస్తరించి ఫొటోగ్రఫిలో నాణ్యత కూడా పెరిగింది.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ నగరంతో పాటు జనగామ, మహబూబాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూర్, తదితర పట్టణాల్లో ఆధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ స్టూడియోలు వెలిశాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో పెద్ద బాడీ కెమెరాల స్థానాన్ని అగ్గిపెట్టే సైజ్‌లో లభ్యమయ్యే డిజిటల్ కెమెరాలు ఆక్రమించుకున్నాయి. రూ. 3 లక్షల విలువ చేసే ఎస్‌ఎల్‌ఆర్ కెమెరాల నుంచి రూ. 6 వేల వరకు విలువ చేసే కొడాక్, కెనాన్, సోనీ, శామ్‌సంగ్, యాషిక తదితర పలు రకాల కెమెరాలు జిల్లాల్లో దర్శనమిస్తున్నాయి. ఒకవైపు మొబైల్ ఫోన్‌లలో తీసిన ఫొటోలతో పాటు డిజిటల్ కెమెరాల్లో బంధించిన దృశ్యాలు కూడా ఆధునిక లేజర్ టెక్నాలజీతో డిజిటల్ చిప్స్ ద్వారా ప్రింట్లు వేసుకునే పద్ధతి ప్రస్తుతం వరంగల్ జిల్లాల్లోని అన్ని పట్టణాల్లోనూ అందుబాటులో ఉంది.

ఫొటో పుట్టిన రోజు..

ప్రపంచ చరిత్రలో మొట్ట మొదట గా ఫొటోకు అంకురార్పణ జరిగింది ఆగస్టు 19వ తేదీనే. 1839వ సంవత్సరంలో ఫ్రాన్స్‌కు చెందిన డాగురే అనే శాస్త్రవేత్త గాజు పలకపై కొన్ని రసాయనాలు పోసి దానిని ఛాయాచిత్రంగా రూపొందించారు. అది ఆగస్టు 19నే కావడంతో అప్పటి నుంచి ప్రతీ యేటా ఈ రోజును ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఫ్యాషన్ ఫొటోగ్రఫికి భలే ఆదరణ

గణపురం (జయశంకర్ జిల్లా)

ఒకప్పుడు రీల్ కెమెరాలతో ఫోటోలు తీసే సమయంలో ఒక్కో పెళ్లికి 30 నుంచి 60 ఫోటోలు తీస్తే అదే పెద్దపెళ్లి అనుకునేవారు ఫోటోగ్రాఫర్లు. అంటే రెండు రీళ్లలో వచ్చే 60 ఫోటోలకు 1500కు మించి ఖర్చయ్యేది కాదు. ఇది పదేళ్ల క్రితం మాట. ఇప్పటి డిజిటల్ యుగంలో చాలామార్పులు వచ్చాయి. రీల్స్ పోయి డిజిటల్ మెమోరికార్డులు వచ్చాయి. కెమెరాల రేట్లు కూడా లక్షల్లో పెరిగాయి. ఫోటో, వీడియో కెమెరాల ధరలు పెరగడం ఫ్యాషన్ ఫోటోగ్రఫిలో గణనీయమైన మార్పులు రావడంతో చిత్రీకరణ ధరలు కూడా పెరిగాయి. క్వాలిటీతో పాటు ధరల్లోనూ రోజుకో మార్పు చోటు చేసుకుంటోంది.

ఉన్నత వర్గాల కుటుంబాల కార్యక్రమాలకు మూడు రోజుల పెళ్లి వేడుకతో పాటు నూతన జంట సాంగ్‌షూట్ (పాట చిత్రీకరణ)తో కలుపుకొని సుమారు రూ.5 లక్షల నుంచిరూ.10 లక్షల వరకు ఖర్చవుతోంది. ఈ కార్యక్రమంలో 8 నుంచి 10 మంది వరకు ఫోటో, వీడియోగ్రాఫర్లు పని చేస్తారు. ఇక మధ్యతరగతికి సంబంధించిన శుభకార్యాలకు రూ.3లక్షల నుంచి రూ.5 లక్షలకు మధ్య ఖర్చవుతుంది. ఈ కార్యక్రమాలలో 4 నుంచి 6 మంది వీడియో, ఫోటో గ్రాఫర్లు పని చేస్తారు.

ప్రస్తుత మార్కెట్లో కెనాన్ సిరీస్ కెమెరాల జోరు కొనసాగుతుంది. ఎక్కువగా వీటిని క్యాండీ ఫోటోగ్రఫీకి ఉపయోగిస్తున్నారు. అదే విధంగా అన్ని ఈవెంట్లలో డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తుండటంతో వాటికి ఆదరణ పెరుగుతోంది. ఒక్క రోజు డ్రోన్ కెమెరా అద్దె రూ.10 వేల వరకు ఉంటుంది. ఆల్బమ్ డిజైన్, ప్రింటింగ్‌లోను చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కో షీట్‌కు రూ. 500 నుండి రూ. 800 వరకు డిమాండ్ ఉంది.

ఫొటోగ్రఫీలో రాణిస్తున్న 'చంద్రకళ'

వెంకటాపురం(నూగూరు)

ఫొటోగ్రఫీలో ఏజెన్సీ యువకుడు చంద్రకళ(శ్రీరాముల సదాశివప్రసాద్) రాణిస్తున్నాడు. తన కెమెరాలో బంధించిన చిత్రాలతో రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే పలుసార్లు అవార్డులు అందుకున్నాడు. ఏజెన్సీలోని పచ్చని పల్లెల అందాలు, గిరిజన బతుకు చిత్రాలతో వారి జీవన విధానాన్ని బాహ్య ప్రపంచానికి కళ్లకుకట్టినట్లుగా తన కెమెరాలో బంధిస్తూ పలువురి మన్ననలు పొందాడు.



2008లో అవార్డు అందుకుంటూ..

వెంకటాపురం(నూగూరు)కు చెందిన సదాశివప్రసాద్ స్థానికంగా చంద్రకళ ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. ఫొటోగ్రఫీలో పలువురికి సుపరిచితుడు అయిన శివప్రసాద్ స్టూడియో పేరునే తన పేరుగా మార్చుకుని చంద్రకళగానే పరిచయం. ఇలా ఫొటోగ్రఫీలో రాణిస్తూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రకృతి విభాగంలో రెండు సార్లు అవార్డులు అందుకున్నాడు. 2008లో ప్రకృతి విభాగంలో పువ్వుపై సీతాకోక చిలుక వాలిన దృశ్యాన్ని తీసిన ఫొటోకుగాను వరంగల్‌లో జరిగిన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో రెండో బహుమతి గెలుపొందాడు. 2010లో గోదావరిలో జాలర్లు వల వేస్తుండగా తీసిన ఫొటోకు గాను ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో మరోసారి రెండో బహుమతి గెలుచుకున్నాడు. అంతేకాక రెండు సార్లు ప్రోత్సాహక అవార్డులు పొందాడు. 2012 అప్పటి జిల్లా కలెక్టర్ నుంచి ఏజెన్సీ గిరిజనుల బతుకు చిత్రాలకుఆను ప్రశంసాపత్రాలు అందుకున్నాడు. ఫొటోగ్రఫీలో రాణిద్దామనుకుంటున్న యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చంద్రకళ తీసిన దృశ్యం



కాకతీయ కాలనీ (హన్మకొండ)

మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రఫి సాంకేతిక పరంగా శరవేగంగా పరిణామం చెందుతోంది. విశ్వంలోని వింతలు, అంతరిక్షంలోని గ్రహాల ఉనికిని, సముద్రగర్భంలోని నిక్షేపాలు సైతం తనలో బంధించే స్థాయికి ఎదిగింది. ప్రారంభంలో ఫొటోగ్రఫి అంటే ఓ అద్దానికి రసాయనాలు పూసి దాని ఆధారంగా ఫిల్మ్ డెవలప్ చేసి కావలసిన చిత్రాన్ని అందులో బంధించడమే. ఇదంతా ఓ పెద్ద తతంగంగా ఉండేది. ఫొటో తీసుకునే వ్యక్తికి ఫొటో దిగే ముందు ముందస్తు జాగ్రత్తలు సూచనలు చేసేవారు. ఆ తరువాత ఫొటోలను చిత్రించేవారు.

ఆ ఫొటోగ్రఫిలో వచ్చిన మార్పులలో భాగంగా బాడీ కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాయి. కలపతో చేసిన ఓ పెద్ద డబ్బా ఆకారంలో ఇత్తడి కవచంతో లెన్స్‌ను ఏర్పాటు చేసి కెమెరాను తయారు చేశారు. ఈ కెమెరాతో ఫొటో తీయాలంటే పెద్ద తతంగమే ఉండేది. ఒకే ఒక్క ఫిల్మ్ పెట్టి ఫొటో తీయాలి. దీన్నే కట్ ఫిల్మ్ కెమెరా అని కూడా అనేవారు. అది సరిగా రాకపోతే మరో నెగటివ్ ఫిల్మ్ పెట్టాల్సిందే. ఆ ఫోటోలు తీయడానికి ఉదయం నుంచి రాత్రి వరకు ఫొటోగ్రాఫర్ పడే పాట్లు వర్ణణాతీతం.

ఎన్నెన్ని మార్పులో!?

- శరవేగంగా పరిణామం చెందుతున్న ఫొటోగ్రఫి టెక్నాలజీ
- బాడీ కెమెరాల నుంచి స్మార్ట్‌ఫోన్ కెమెరాల దాకా...
- ఫొటోలు తీయడం ఇప్పుడు చిటికెలో పని
- కొనసాగుతున్న డిజిటల్ ఫొటోగ్రఫి యుగం

1982లో కలర్ ఫొటోలు....

యాషిక 635 కెమెరాలో 120 ఎంఎం ఫిల్మ్ రోల్‌ను వాడే వారు. ఈ కెమెరాలో 12 ఫొటోలను మాత్రమే తీసే అవకాశం ఉండేది. యషిక కెమెరా వచ్చిన తరువాత రంగుల ఫొటో తీసే సాంకేతికత అభివృద్ధి చెందింది.ఈ కెమెరా వచ్చిన తరువాత 110 ఎంఎం రోల్ ఫిల్మ్ ద్వారా ఒకే సారి రెండేసి ఫొటోలను తీయగలిగే స్థాయికి ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. 35 ఎంఎం నెగటివ్ ఫిల్మ్‌తో రహస్య చిత్రాలను తీయడానికి డిటెక్టివ్‌లు, పోలీసులు వాడేవారు. 1982లో కలర్ ఫొటోలు తీసే స్థాయికి ఫొటో గ్రఫీ అభివృద్ధి చెందింది. డార్క్ రూంలో ఎర్రని వెలుతురులో రసాయనాలతో నలుపు, తెలుపు ఫొటోలను చిత్రించడం కన్నా కలర్ ఫొటోలు చిత్రించడం కొంచం తేలికగా ఉండటంతో ఫొటోగ్రాఫర్‌లు అధిక సంఖ్యలో కలర్ ఫొటోలనే చిత్రించేవారు.



ఇదే సాంకేతిక పరిజ్ఞానంతో ఫొటోగ్రాఫర్‌లు దాదాపు 20 ఏళ్ల పాటు ఫొటోగ్రఫీలో మనుగడ సాధించించారు. చాలా మంది ఫొటోగ్రాఫర్‌లకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండేది. వృత్తి పరమైన కెమెరాలే కాకుండా వ్యక్తిగతంగా వాడుకునే రోల్ కెమెరాలు వంద రూపాయలకు లభించే విధంగా మార్కెట్‌లోకి వచ్చినా ఫొటోగ్రఫీ వ్యవస్థపై దాని ప్రభావం తక్కువేనని చెప్పవచ్చు. ఆ తరువాత ఫొటోగ్రఫీలో డిజిటల్ వ్యవస్థ 2002లో ప్రారంభమై 2005 నాటికి పూర్తి స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా స్థానాన్ని సంపాదించింది.

డిజిటల్‌దే హవా...

డిజిటల్ ఫొటోగ్రఫీ వచ్చిన తరువాత రోజుకో కొత్త మార్పులు చేసుకుంటున్నాయి. డిఎస్‌ఎల్‌ఆర్ (డిజిటల్ సింగిల్ లెన్స్ రోల్) కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాక పని తక్కువై ఖర్చు పెరిగిందనే చెప్పాలి. ఫొటో తయారీ విషయంలో అంతా డిజిటల్ కావడంతో ప్రతీ ఒక్కరి చేతిలో డిజిటల్ ఫొటోగ్రఫీ ఓ ఆటవస్తువయింది.

డ్రోన్ కెమెరాలు..

డ్రోన్ కెమెరాలు ఫొటోగ్రఫీ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. నేలపై నుంచే కాకుండా ఉపరితలం నుంచి చిత్రాలు, వీడియోలు తీసేందుకు డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కెమెరా రూ. 60 వేల నుంచి రెండు లక్షల వరకు ఉంటుంది. ఈ మధ్య వివాహాది శుభకార్యాలయాల్లో ఈ కెమెరాలను అధికంగా వాడుతున్నారు.







ప్రకృతి అందాలకు పట్టం

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్



పిల్లి సతీష్

వృత్తి... ప్రవృత్తి... రెండూ కలగలిసిన ప్రొఫెషనల్ ఫొటో గ్రాఫర్ పిల్లి సతీష్. ఓవైపు రెండు దశాబ్దాలుగా ప్రకృతి అందాలను తన కెమెరాలో బంధిస్తూ... మరోవైపు ఇదే వృత్తిలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ప్రక్రియలు, ఫొటోగ్రఫిలో చోటు చేసుకుంటున్న డిజిటల్ మార్పులకనుగుణంగా తాను మెళకువలు నేర్చుకుంటూ పోటీ ప్రపంచంలో మహబూబాబాద్ జిల్లాలోనే తనకు సాటి ఎవరు రారంటూ ముందుకు సాగుతున్నాడు. వివాహాది శుభకార్యాలతో పాటు వివిధ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలు, ప్రెస్ ఫొటోలు తీస్తూ అందరికీ సుపరిచితుడుగా మారిన సతీష్ వృత్తిరీత్యా ఫొటోలు తీస్తూనే ప్రవృత్తిరీత్యా తనకున్నప్రకృతి అందాలను బంధించే ప్రత్యేకతలతో ఎప్పుడూ చేతిలో కెమెరాతో తిరుగుతూ చిక్కిన అందాలను చక్కగా బంధిస్తున్నాడు.

సతీష్ అందుకున్న అవార్డులు...

సతీష్ రెండు దశాబ్దాల ప్రకృతి అందాల చిత్రీకరణలో అనేక అవార్డులు, హానర్‌లు అందుకున్నారు. గతేడాది (2016) హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫొటో వర్క్‌షాప్‌లో పిల్లి సతీష్ తీసిన పలు గ్రామీణ చిత్రాలకు అంతర్జాతీయ సిగ్మా ఆర్ట్ ఫొటోగ్రఫీ హానర్ లభించింది. 2011లో పాపికొండల్లో నిర్వహించిన జాతీయస్థాయి ఫొటో వర్క్‌షాప్‌లో దింసా నృత్యం ఫొటోకు మూడో స్థానం లభించింది. 2012 లో అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన 'ఆల్ ఇండియా ఫొటోగ్రఫీ ఫస్ట్ డిజిటల్ కాంటెస్ట్-2012'కు ఐదు ఫొటోల ఎంట్రీ లభించింది. అందులో 'మేడారంలో తప్పి పోకుండా చిన్నోడి చేతిలో జాతీయ జెండా' ప్రౌడాఫ్ ఇండియా ఫొటోకు మెరిట్ లభించింది. అదే సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎక్స్‌పోస్ జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో జాతీయ పురస్కారం లభించింది. 2013లో నిజామాబాద్‌లో జరిగిన వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన కాంపిటేషన్‌లో తృతీయ బహుమతి లభించింది. మేడారంలో తీసిన భిక్షకుడి చిత్రానికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.



సతీష్ తీసిన ఓ ఫొటో

నగరంలో 8 దశాబ్దాల చరిత్ర

వరంగల్ కల్చరల్

వరంగల్ జిల్లా విషయానికొస్తే సుమారు 1940 నుంచి నగరంలో ఫొటో అందుబాటులోకి వచ్చింది. ఆ రోజుల్లో వరంగల్ నగరం నుంచి ఔట్‌డోర్ ఫొటోగ్రాఫర్‌లుగా వేళ్లమీద లెక్కపెట్టేంత మంది మాత్రమే ఉండేవారు. వారిలో శంకరయ్య, ఇర్ఫాన్, బీఎన్ వర్మ, రాంసింగ్, దుర్గాసింగ్(మోహన్‌స్టూడియో), వరదరాజులు నాయుడు, కోదాటి లక్ష్మణ్, బిట్ల నారాయణ(రవివర్మ), హరి బ్రదర్స్, జాఫర్ (నీల్‌కమల్), జయప్రకాష్(ప్రకాష్ స్టూడియో) తదితరులు మాత్రమే ఫొటోగ్రాఫర్‌గా నగరంలో ప్రముఖంగా చలామణిగా అయ్యేవారు. 1970 తర్వాత ఆనాటి ప్లేట్ ఫొటోగ్రఫి మొదలు ఆధునిక డిజిటల్ టెక్నాలజీ ఫొటోగ్రఫి వరకు చోటు చేసుకున్న అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇప్పటి వరకు నగరంలో అతి కొన్ని స్టూడియోలు మాత్రమే నిలదొక్కుకోవడం గమనార్హం.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి...

- రెడిన్ లింగమూర్తి, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత నాలుగు దశాబ్ధాలుగా తమవంతు కృషి చేస్తున్నామని రెడిన్ లింగమూర్తి చెప్పారు. జిల్లాల పునర్ విభజన అనంతరం కూడా ఇప్పటి వరకు 1150 మంది ఫొటోగ్రాఫర్లు తమ అసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతుండడం తమ ఐక్యతకు నిదర్శనమని చెప్పా రు. జిల్లాలోని ఫొటోగ్రాఫర్లందరిని ఒకే తాటిపైకి తీసుకొస్తూ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ యువ ఫొటోగ్రాఫర్లకు శిక్షణా కార్యక్రమాలతో పాటు ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్స్ జయప్రకాష్, పరమేశ్వర్, నరేందర్, తదితరుల సలహాల మేరకు అసోసియేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు.

విరివిగా రక్తదాన శిబిరాలు..

- ఎస్. రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాజీపేట, మరిపెడ, హసన్‌పర్తి, పరకాల, తొర్రూర్, ములుగు, హన్మకొండ కేంద్రాల్లో రెడ్ క్రాస్‌తో కలిసి పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్‌రెడ్డి చెప్పారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేళ ములుగురోడ్‌లోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఫొటో ఆర్ట్ గ్రూప్ షో నిర్వహిస్తామన్నారు. సీనియర్ ఫొటో గ్రాఫర్లను సత్కరిస్తామన్నారు. వరంగల్ ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌లు అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

ముందస్తు టీకా.. ఆరోగ్యం పక్కా..

☞ బాల్యంలో వ్యాక్సిన్లు వేస్తే.. వ్యాధులు దూరం

■ రాయపర్తి

తల్లిదండ్రులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా బాల్యంలో వ్యాధులు వస్తూనే ఉన్నాయి. తమ తల్లిదండ్రులు పిల్లల విషయంలో ముందస్తు తీసుకోకపోవడంతో భయంకరమైన రోగాలబారిన పడుతున్నారు. ఆయా రోగాలను బాల్యంలోనే అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఇందులో భాగంగానే మీజిల్స్, రూబెల్లా వ్యాధుల భరతం పట్టేందుకు వైద్య, ఆరోగ్య శాఖ జిల్లా వ్యాప్తంగా టీకాలు వేస్తోంది. ఈ క్రమంలో బాల్యంలో వచ్చేరోగాలు.. వాటి అంతానికి కావాల్సిన చర్యలపై ప్రత్యేక కథనం.

ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లు..

జాతీయ ఆరోగ్య సంస్థ పిల్లలకు ఎప్పటికప్పుడు వ్యాక్సిన్ అందిస్తోంది. మిషన్ ఇంద్రధనుష్ పేరిట ఏడు రకాల వ్యాధులకు ఒకే టీకాను అందిస్తోంది. పోలియో చుక్కల నుంచి ప్రారంభించి పోషక విలువలు బాగా ఉండాలని విటమిన్ ఏ అందిస్తోంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు రెండు రకాలుగా వ్యాధులు సోకే అవకాశం ఉన్నట్లు తేలింది. అపరిశుభ్రత వలన నులిపురుగుల వ్యాధి రావడం, రుబిమియా, టోగా వైరస్‌వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు వస్తాయని నిర్ధారించింది. మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులు వాతావరణం కలుషితంతో శ్వాస తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లోకి వైరస్ చేరి వ్యాధులు సంబవిస్తాయి. జాగ్రత్తలు తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుందని వైద్యాధికారులు చెబుతున్నారు. ముందస్తు ప్రణాళికతో వ్యాధులను నియంత్రించడానికి వైద్యశాఖ జిల్లాలో విస్తృత ప్రచారం చేస్తోంది. విద్యాశాఖ సహకారంతో అధికారుల సమన్వయంతో ముప్పును అధిగమించడానికి అడుగులు వేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంటర్లలో నివారణ మందులను అందించింది. అందుకే జాతీయ నులి పురుగుల దినోత్సవంతోపాటు తట్టు రుబెల్లా వ్యాధుల టీకా కార్యక్రమాలను జిల్లా ఆరోగ్య శాఖ ప్రారంభించి ముందుకెళ్తోంది. 1-19 ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల మాత్రలు, 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు ఉన్న వారికి తట్టు, రుబెల్లా వ్యాక్సిన్లు వేస్తున్నారు.

వైద్యుల తెలిపిన వివరాల ప్రకారం వ్యాధులు, వాటి తీరుతెన్నులు ఇలా..

వయసు	రోగ నిరోధక మందు	సూచన
పుట్టిన వెంటనే	నోటిలో వేసే పోలియో చుక్కలు జీరో	హెపటైటీస్ బి-1
6 వారాలు	ఓపీవీ-1, ఐపీవీ1/ఓపీవీ1, డీపీటీడబ్ల్యు1, డీటీపీఏ1, హెపటైటీస్ బి-2, హిబ్-2	ఐపీవీ ఇవ్వకూడని పక్షంలో ఓపీవీ ఒక్కటి మాత్రమే ఇవ్వాలి
10 వారాలు	ఓపీవీ-2+ఐపీవీ-2/ఓపీవీ-2, డీటీడబ్లూ2/డీటీపీఏ-2, హిబ్-2	ఐపీవీ ఇవ్వకూడని పక్షంలో ఓపీవీ ఒక్కటి మాత్రమే ఇవ్వాలి
14 వారాలు	ఓపీవీ-3+ఐపీవీ-3/ఓపీవీ-3, డీటీడబ్ల్యు3/డీటీ పీఏ-3, హిబ్-3	ఐపీవీ ఇవ్వకూడదు, హెపటైటీస్-బి మూడో మోతాదును పాపకు 6నెలల్లో ఇవ్వాలి
9 నెలలు 15ఏళ్లు	మీజుల్స్ (తట్టు), రుబెల్లా	ప్రతీ 3-4 సంవత్సరాలకు తిరిగి రోగ నిరోధక మందు వేయాలి
2 సంవత్సరాలు	టైఫాయిడ్	---
5 సంవత్సరాలు	ఓపీవీ, డీటీపీడబ్ల్యు, బూస్టర్-2, ఎంఎంఆర్-2	మొదటి మోతాదు వేసిన 8 వారాల తర్వాత రెండో వ్యాక్సిన్ వేయాలి
10 సంవత్సరాలు	టీడాప్ (టీ-డీఏపీ) హెచ్‌పీవీ	బాలికలకు మాత్రమే మూడు మోతాదులుగా నెలలోపు 1-2 నెలలోపు, 6 నెలలకు వేయాలి
16-24 నెలలు	డీపీటీ, పోటియో చుక్కలు	10మరియు 16 సంవత్సరాలపుడు టెటనస్ టెక్సాయిడ్ (టీటీ) గర్భం దాల్చకముందు, దాల్చిన తర్వాత రెండు రకాలు ఉంటాయి.

నులి పురుగుల లక్షణం..

పిల్లల పేగులో తిష్టవేసి, పోషకాలను శరీరానికి అందకుండా చేసే పరాన్న జీవులే నులి పురుగులు. పేగుల్లోకి నులిపురుగులు చేరితే చిన్నారులు పోషకాహర లోపంతో చిక్కిశల్యమవుతారు. నేలలో ఉండే ఈ పరాన్నజీవులు నీటిద్వారా, ఆహారం ద్వారా కడుపులోకి చేరుతాయి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, చేతులు కడుక్కోకుండా ఆహారాన్ని భుజించడం వల్ల సంక్రమిస్తాయి. వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ముఖ్యంగా భోజనం చేసే ముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలి. సురక్షితమైన నీటిని తాగడం, వేడి ఆహారాన్ని తీసుకోవడం, పిల్లల చేతికి ఉన్న వేళ్లగోళ్లను తీయడం, ప్రతికూల ప్రభావాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

మీజిల్స్ (తట్టు), రుబెల్లా..

వాతావరణ కలుషితంతో గాలిద్వారా మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులు ముఖ్యంగా సోకుతాయి. 9 నెలల నుంచి 15ఏళ్ల పిల్లలకు సంక్రమిస్తామని అధ్యయనంలో తేలింది. రుబియోలా వైరస్ వల్ల వీజిల్స్ (తట్టు) రావడం, టోగా వైరస్ వల్ల రుబెల్లా వ్యాధి సోకడం జరుగుతుందని, గాలిలో ఉండే ఈ వైరస్ శ్వాస తీసుకున్నపుడు ఊపిరితిత్తుల్లోకి వెళ్లి మన శరీరానికి హానిని కలిగిస్తాయి.


మీజిల్స్ ప్రాణాంతక వ్యాధిగా, వైరస్ ద్వారా వ్యాపించి వైకల్యాన్ని కలిగించడంతో పాటు చిన్నారుల అకాల మరణానికి సైతం కారణం అవుతోంది. ఆడపిల్లలు ఈ వ్యాక్సిన్ వేసుకోకపోతే వారు పెండ్లి చేసుకున్న తర్వాత గర్భం దాల్చినప్పుడు ఈవ్యాధి సోకినట్లయితే పిండంపై తీవ్ర ప్రభావం పడుతోంది. నవజాత శిశువుకు అవస్థకలిగించడ, బహుళ లోపాలను కలిగించి పుట్టిన బిడ్డకు వైకల్యం ఏర్పడే అవకాశం ఉంది. దీనినే రుబెల్లా సింద్రోం అని కూడా అంటారు. ముఖ్యంగా ఈ వ్యాధి లక్షణాలు వచ్చిన వ్యక్తి దగ్గడం, ముఖం మీద గులాబీ, ఎరుపురంగు మచ్చలు, శరీరం మీద దద్దుర్లు, విపరీతమైన జ్వరం, దగ్గు, జలుబు, కళ్లు ఎర్రబారడం మీజిల్స్ లక్షణాలు. రుబెల్లా సోకినట్లయితే కళ్లు, చెవులు, మెదడు లోపాలు, మానసిక వైకల్యం, గుండె దెబ్బతినడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

మిషన్ ఇంద్రధనుష్..

మిషన్ ఇంద్రధనుష్, డిసెంబర్ 25, 2014న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం మొదలు పెట్టింది. 2009-2013మధ్య ఇమ్యూనైజేషన్ కవరేజ్ 61శాతం నుంచి 65శాతానికి పెరిగింది. ఇది ప్రతీ సంవత్సరం కేవలం ఒకశాతం పెరుగుదలను సూచిస్తుంది. దీనిని 5శాతానికి పెంచడానికి ఇంద్రధనుష్ మిషన్ ప్రారంభించారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడానికి 2020నాటికి పూర్తిగా కవరేజ్ కావాలని ముందుకు వెళ్తున్నారు. ఇంద్రధనుష్‌లో ఏడు రంగులు కనిపిస్తున్నట్లు మిషన్ ఇంద్రధనుష్‌లో సైతం 2020 నాటికి డిప్తీరియా, కోరింత దగ్గు, ధనుర్వాతం, పోలియో, క్షయ, తట్టు, హెపటైటిస్ బీ వంటి ఏడు జబ్బులకు ఒకే వ్యాక్సిన్ పిల్లలకుఅందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగా పలు వ్యాధుల నుంచి పిల్లను రక్షించడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుస్తు చర్యలు చేపడుతున్నాయి.

పాఠశాలలనే కీలకంగా తీసుకున్నాం..

డాక్టర్ రాంమనోహర్ రావు, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి



జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలనే కీలకంగా తీసుకుని మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వారికే మాత్రలు, టీకాలు ఇచ్చి వేయిస్తున్నాం. వీటిపై ఉపాధ్యాయులకు అవగాహన కోసం కరపత్రాలను పంపిణీ చేశాం. బాల్యంలోనే ఈ వ్యాధులను తుంచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. ప్రజలు చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి.

తల్లి సంరక్షణలోనే బిడ్డ పెరగాలి..

డాక్టర్ స్వప్నలత, స్త్రీల వైద్య నిపుణురాలు



తల్లి సంరక్షణలోనే పుట్టిన బిడ్డ పెరగాలి. అప్పుడే పాప ఆరోగ్యంగా ఉండడం, సమయానికి ఏది వేయాలో తెలుస్తుంది. వైద్య, ఆరోగ్య శాఖ అందించే ప్రతీ వ్యాక్సిన్ కూడా ఎదిగే పిల్లలకు రక్షణగా ఉంటుంది. తల్లులు బిడ్డపై చూపేమమకారమే వారికి రక్షణగా ఉండడం ఒక ఎత్తైతే, వైద్యుల సూచనలు పాటించడం మరోఎత్తుగా గుర్తు పెట్టుకోవాలి.



రెవెన్యూ డివిజన్ చేయాలని మొగుళ్ళపల్లిలో తీర్మాణం చేస్తున్న అఖిల పక్ష నాయకులు

'పరకాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

పరకాల : పరకాలను పాత మండలాలతో కలుపుకొని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం అఖిలపక్ష నాయకులు శుక్రవారం తీర్మాణం చేశారు. పరకాల అఖిలపక్షం, మొగుళ్ళపల్లి అఖిలపక్ష నాయకుల సమావేశాన్ని మొగుళ్ళపల్లి మండలకేంద్రంలో నిర్వహించగా.. గతంలో లాగానే పరకాలను మొగుళ్ళపల్లి, రేగొండ, శాయంపేట, చిట్యాల మండలాలను కలుపుకొని రెవెన్యూ డివిజన్‌గా కొనసాగించాలని తీర్మాణం చేశారు. డివిజన్ ఏర్పడేంత వరకు పోరాటంలో మేము సైతం భాగస్వాములమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గోపాల్‌రావు, తిరుపతి, రాజేశ్వర్‌రావు, నర్సింహారెడ్డి, రవీందర్, కుమార్, బండారి నిర్మల, మేఘనాథ్, బొచ్చు కృష్ణారావు, పసుల రమేష్, కొల్గూరి రాజేశ్వర్‌రావు, పల్లెబోయిన సురేష్, ఏకు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

'ధర్మారాన్ని మండలం చేయాలి'

